1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం ఫిబ్రవరి 13, 2025



సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ : ఎస్సై

నవతెలంగాణ-ఖానాపురం

అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞా నంతో రూపొందించిన ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై సిహెచ్ రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో బుధవారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిఘా నేత్రాల నుండి ఎవరు తప్పించుకోలేరని, గ్రామ పర్యవేక్షణ సీసీ కెమెరాలలో నిక్షిప్తంగా భద్రపరచబడతాయని తెలిపారు. నేరాల నియంత్రణకే నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు వ్యాఖ్యానించారు. వ్యాపారస్తులు సైతం షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమేష్, చందర్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, కారోబార్ వీరన్నతో పాటు తదితరులు ఉన్నారు.

ఓంకార్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తన 60ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతి, నిజాయితీగా పేదల కోసం పనిచేసిన ఓంకార్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎంసిపిఐ జాతీయ నాయకుడు మోర్తాల చందర్‌రావు అన్నారు. బుధవారం నగరంలోని అబ్బనికుంటలోని తెలంగాణ రైతు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చందర్‌రావు మాట్లాడుతూ 1970దశకంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న హయగ్రీవచారి బాలసముద్రంలో సుమారు పది ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేయాలని కుట్ర చేస్తే నాడు నర్సంపేట ఎమ్మెల్యేగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న ఓంకార్ అడ్డుకొని న్యాయస్థానాల ద్వారా పార్టీ భూమిని ప్రభుత్వానికి దక్కేల చేశారని గుర్తు చేశారు. ఆ భూమిలో కొంత భాగం గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళోజీ కలక్షేత్రాన్ని నిర్మించిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రం పక్కన ఓంకార్ విజ్ఞాన కేంద్రాన్ని, కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు మాదం తిరుపతి, బిట్ల సమ్మయ్య, మాలోతు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

మద్ది మేడారంలో వనదేవతలకు పూజలు

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని నాగరాజుపల్లె శివారులోని మద్ది మేడారం జాతర డప్పు సప్పుల్లా మధ్య బుధవారం పూజారి దురిశెట్టి సమ్మయ్య ప్రారంభించారు. వనదేవతలు అయిన సమ్మక్క సారలమ్మ తల్లులకు పట్టు వస్త్రాలను సమర్పించి ఓడిబియాన్ని అమ్మవార్ల గద్దెలకు తీసుకువచ్చారు. శ్రీసమ్మక్క, సారలమ్మలను (అమ్మవార్లను) పట్టు వస్త్రాలతో అలంక రించి పసుపు, కుంకుమలు, బంగారం సమర్పించారు. మద్ది మేడారం జాతరకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలోని భక్తులు పాల్గొని అమ్మవార్లకు పసుపు కుంకుమలు బంగారం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో పూజారులు దురిశెట్టి నాగరాజు, సమ్మక్క, భక్తులు, నాగరాజుపల్లి మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, హరికృష్ణ, సువర్ణ, ఇతర భక్తులు పాల్గొన్నారు.

వామ్మో చికెన్.. వద్దు ?

కోళ్లకు వైరస్ వ్యాప్తి ప్రచారంతో ప్రజల్లో భయాందోళన
రూ.90కు దిగిన కిలో కోడి ధర

నవతెలంగాణ-మల్హర్‌రావు

కోళ్ల పరిశ్రమ (పౌల్ట్రీఫామ్)లకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో వైరస్ ప్రభావం.. ఇక్కడ సైతం వేలాదిగా కోళ్ల మ త్యువాతతో జనాల్లో భయం నెలకొంది. ఈమేరకు చికెన్ వినియోగం తగ్గడం కోళ్లు, చికెన్ ధర తగ్గడానికి కారణమవుతోంది. దీంతో కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు, రైతులు నష్టపోతున్నారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కోళ్లకు వైరస్(హైలీ పాతోజెనిక్ ఆవెన్ ఫ్లూయాంజా) సోకినట్లు ఇప్పటికే నిర్ధారించారు. వైరస్ సోకి పౌల్ట్రీఫామ్స్‌లోనూ కోళ్లు మత్యువాతపడ్డాయి. దీనికి వైరసే కారణమని నిర్ధారణ కాకున్నా కోడిపిల్లలు, కోళ్లు, దాణా దిగుమతి అవుతుండడంతో జనాల్లో భయం నెలకొంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం సైతం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తూనే, కోళ్లు, దాణా రాకుండా ఎక్కడికక్కడ చెక్‌పోస్టుల ద్వారా కట్టడి చేస్తున్నారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో నాలుగైదు కోళ్ల పామ్స్ ఉన్నాయి. వీటిలో 1.50లక్షల నుంచి 2.50 లక్షల మేర కోళ్లను పెంచే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఫామ్స్‌లో 1.80 లక్షల మేర కోళ్లు ఉన్నట్లు అంచనా. ఇందులో బ్రాయిలర్, లేయర్ కోళ్లను పెంచుతుండగా రెండు రకాలకూ వైరస్ సోకే అవకాశముందని సమాచారం. కోళ్ల వినియోగం తగ్గడంతో ధరపై



ప్రభావం వైరస్ ప్రభావం చికెన్ విక్రయాలపై పడింది. ఆదివారాల్లో సగటున 4 టన్నుల వరకు, ఇతర రోజుల్లో నిత్యం 2 టన్నుల వరకు వినియోగం ఉన్నట్టుగా తెలుస్తోంది. వినియోగం పెరగాల్సి ఉన్నా 40 శాతం మేర తగ్గిందని కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు.ఇక కిలో కోడిని రూ.110 చొప్పున రైతులు విక్రయిస్తే కనీసం పెట్టుబడి వస్తుంది. కానీ ఇప్పుడు రూ.90 వరకే ఇస్తున్నా ఆశించిన మేర విక్రయాలు జరగడం లేదు. ఇక స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.250 నుంచి రూ.300 వరకు పలకగా ఇప్పుడు రూ.180 రూ.200కే విక్రయిస్తున్నారు. అలాగే, స్కిన్తోనైతే రూ.150 నుంచి 170కు అమ్ముతున్నా లాభం ఉండడం లేదని పౌల్ట్రీ ఫాంల నిర్వాహకులు, షాపుల బాధ్యులు చెబుతున్నారు.



పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి: మేయర్

నవతెలంగాణ-వరంగల్

పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. నగర మేయర్ స్వీయ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రఘునాథ కాలనీ ఎస్సీ కాలనీ ప్రాంతాలలో మేయర్ బుధవారం క్షేత్రస్థా యిలో పర్యటించి కొనసాగుతున్న ఆభివద్ధి పనుల తీరును కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకుని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం తో పాటు డివిజన్ లో చేపట్టాల్సిన అభివద్ధి పనులకు సంబంధించిన అంచనాలు రూపొందించేలా చూడాలని స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగం గా డివిజన్ వాసులు తడి పొడి చెత్తను వేరు గా అందించేలా బల్దియా సిబ్బందికి సహకరించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, బొమ్మ సురేష్, సోరం బాలకష్ణ ,కొలిపాక పద్మ, కందుకూరి అరుణ, బుర్ర శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఓపిఓల శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్‌బుక్‌ను సంపూర్ణంగా చదవాలన్నారు. పిఓ, ఓపీవోలు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్



నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పీ ఓలు, ఓపీవోలకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించి వారిలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డీఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్ పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ బాధిత రైతులను ఉద్దేశించి భూములు కోల్పోతున్న రైతుల బాధను లోక్‌సభలో వివరించి మాట్లాడిన ఈటల రాజేందర్ చిత్రపటానికి మండలంలోని ఏనుగల్‌లో రైతులు పాలాభిషేకం చేశారు. బహిరంగ మార్కెట్ ధరలకు గవర్నమెంట్ మార్కెట్ ధరలకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. దీనివలన రైతులు చాలా నష్టపోతున్నారని, రైతులకు సరైన న్యాయం చేయాలని, ప్రతి కలెక్టర్‌కు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రైతులకు పరిహారం చెల్లించేలా ఆదేశించాలని మాట్లాడినందుకు పలువు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ రాష్ట నాయకులు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, సిద్ధం నరేష్,



కుడికాల శ్రీధర్, గూడ నరేందర్ వర్మ, తొర్రి లక్ష్మణ్ యాదవ్, నల్లపు దేవేందర్, నరసనగర్, ఏనుగల్, చింతనెక్కొండ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పోడు భూములకు రైతు భరోసా ఇవ్వాలి

ఆర్డీఓకు గిరిజనుల వినతి

నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలో ఉన్న పోడు భూములకు పట్టా కలిగి ఉన్న రైతులకు రైతులకు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని గిరిజనులు బుధవారం నర్సంపేట ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. అనంతరం గిరిజన రైతులు విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో అధికంగా పోడు భూములు కలిగిన గిరిజనులు ఉన్నారని అన్నారు. మండల వ్యాప్తంగా నాజీ తండా, మంగళవారి పేట, వేపచెట్టు తండా, భద్రుతండా, కొడ్తిమాట్ తండా, బోటిమీది తండా గ్రామాల్లో పోడు పట్టాలు కలిగిన గిరిజనులు ఉన్నారని వారికి వెంటనే రైతు భరోసా అమలు చేయాలని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోడు రైతులను గుర్తించి పట్టాలు అందించడమే కాకుండా రైతుబంధు పథకాన్ని సైతం అమలుచేసి గిరిజనులకు అండగా నిలిచిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోడు సాగు చేసుకునే గిరిజనులు విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బేషరతుగా మండలంలో ఉండే ప్రతి గుంట పోడు భూమి పట్టాదారులకు వెంటనే రైతు భరోసా అమలు చేయాలని




ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని ఆర్డిఓకి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాదావత్ బాలకిషన్, భూక్య పద్మా వెంకన్న, మాజీ జడ్పిటిసి గుగులోతు బాలునాయక్, బానోత్ బిక్షపతి, భానోత్ కీరు, భూక్య కిషన్, బోడ కిషన్జ్ ఆంగోత్ రమేష్, ఆంగోత్ వెంకన్న, లావుడ్య కోటి లతోపాటు పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

తెలంగాణలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవు

నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

నవతెలంగాణ కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని నెక్ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. బుధవారం కాశిబుగ్గ ఓసిటీ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని వెటర్నరీ డాక్టర్లు సర్వేపై చేసి నిర్ధారించినట్లు తెలిపారు. తెలంగాణలో వచ్చే వేసవికాలంలో ఉష్ణోగ్రత టెంపరేచర్ పెరగడం వలన 99.9% వైరస్ అనేది బర్డ్స్ కు సోకదు అన్నారు. భారతదేశ చరిత్రలో ఇప్పటివరకు పౌల్ట్రీ పరిశ్రమలో పనిచేసే వారికి, తినేవారికి బర్డ్ ఫ్లూ సోకిన దాకాలు లేవన్నారు. గుడ్డు, చికెన్ తిన్నవారికి బర్డ్ ఫ్లూ సోకితే పౌల్ట్రీ రంగం తరపున గతంలో కోటి రూపాయల నజరానా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనా మహమ్మారి నుండి మనుషులను కాపాడింది గుడ్డు మరియు చికెన్ మాత్రమేనని అన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నల్లబెల్లి



ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన, డంపింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్ అన్నారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మండలంలో అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక ని ఉంటుందని అన్నారు. అనుమతులు లేని ఇస్తాను విక్రయం చేసిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాటుపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్సారెస్పీ కెనాల్ కాలువ లో గుర్తు తెలియని మృత దేహం

నవతెలంగాణ-పర్వతగిరి

సంగెం మండలంలోని తీగరాజు పల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ కాలువ గేటు వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం నీటిలో కొట్టుకొని వచ్చి ఆగింది. ఈ మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టినచో పర్వతగిరి పోలీస్ స్టేషన్ నెంబర్ 8712685242, 8712685028 నెంబర్లకి కాల్ చేసి సమాచారం అందించగలరని పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రెడ్ బకెట్ బిర్యాని పాయింట్‌కు జరిమానా

ఆహార పదార్థాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్నందుకు
రూ.20 వేలు పెనాల్టీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగర పరిధి ఫోర్ట్ రోడ్ లో గల రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ యాజమాన్యానికి రూ.20వేలు జరిమానా విధించినట్టు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డికి తెలిపారు.బల్దియా శానిటేషన్ అధికారులు ప్లాస్టిక్ రైడ్ బందం సంయుక్తం గా బుధవారం ఫోర్ట్ రోడ్ లోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో ఫ్రిడ్జి లో నిల్వ ఉంచిన బిర్యాని గుర్తించడం జరిగిందని, అంతే కాకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహణ కొనసాగుతున్నట్లు గుర్తించి కమిషనర్ ఆదేశాల మేరకు పెనాల్టీ విధించడం జరిగిందని ఇదే తరహా విధానాలు పునరావతం ఐతే సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని సీఎంహెచ్ఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, హెల్త్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు

జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్

నవతెలంగాణ- ములుగు



ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ .పి ఆదేశించారు. మంగళవారం ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పి నలువాల రవీందర్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు లతో నిర్వహించిన టెలి కానారేన్స్ లో జిల్లా పోలీస్ అధికారులు ములుగు జిల్లా లోని మైనింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. ములుగు జిల్లా గోదావరి నదీ పరివాహక ప్రాంతమైనందున, ఇసుక అక్రమంగా తరలించే అవకాశాలు ఎక్కువగా ఉండటం వలన, జిల్లాలోని వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక అక్రమ తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు శాఖ, మైనింగ్ శాఖ అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.



నవతెలంగాణ

2

వరంగల్

గురువారం ఫిబ్రవరి 13, 2025

శిక్షణలో నేర్చుకున్నవి విధి నిర్వహణకు తోడ్పడాలి

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ

నవతెలంగాణ-వరంగల్



శిక్షణలో నేర్చుకున్న పాఠాలు విధినిర్వహణలో తోడ్పడాలని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పూజ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా మామునూర్ క్యాంప్‌లో ఉన్న పోలీసు శిక్షణ కళాశాలలో పీసీటూ హెచ్.సీ ఏఆర్ బ్యాచ్ 2వారాల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పూజ మాట్లాడారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు రమేష్, వేంకటేశ్వరరావు, రవీందర్, పాండు నాయక్, భిక్షపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, ఆర్ఐ చంద్రశేఖర్, నవీన్, కాశి రామ్, మహేష్, పీఆర్ఓ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో ఆర్డీఎఫ్ ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి



గత నెలలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్-వనిత అచ్యుత విద్యాలయ జూనియర్ కళాశాల నుండి సుమారు 30మంది విద్యార్థులు పరీక్ష రాసి తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ జనార్ధన్ తెలిపారు. ఈ ఫలితాల్లో రామవత్ సుమన్ 78.65, జటోతు వెంకటేష్ 75.04, సిరి చందన 74.98పర్సంట్ సాధించినట్లు తెలిపారు. బుధవారం ప్రతిభకనబర్చిన విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రులు, ఆర్‌డిఎఫ్ మేనేజ్మెంట్‌ల సహకారం, ఉపాధ్యాయుల సరియైన ప్రణాళికతో ఈ విజయం సాధ్యమైనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. రాజు, అధ్యాపక బృందం రాంబాబు, సంతోష్, మహేశ్వర్, సుధాకర్, సైదులు, జయశంకర్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థినిలు ఆర్థిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ ఎల్. జనార్ధన్ తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో నేడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పీఎంశ్రీ యోజన ఫేస్2లో భాగంగా ప్రిన్సిపాల్ పి. అపర్ణ ఆధ్వర్యంలో బుధవారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ ఎల్ జనార్ధన్ పాల్గొని కళాశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ బ్యాంకింగ్, సేవింగ్స్, డిజిటల్ అంశాలు, యూపీఏ అవేర్నెస్, స్మార్ట్ బడ్జెట్ ప్లానింగ్, అండర్స్టాండింగ్ లోన్స్ అండ్ ఇన్వెస్ట్మెంట్స్, ఇన్సూరెన్స్ అంశాల గురించి చక్కగా వివరించారు. అవగాహన కల్పించినందుకుగాను మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మెమొంట్లతో సత్కరించారు. కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కె.తిరుపతి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.బుధవారం వరంగల్ బస్తి దావఖాన క్రిస్టియన్ కాలనీ, గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందించాల్సిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు.సమయ పాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వేదవి,డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుట్కాలు,అంబర్ ప్యాకెట్లు పట్టివేత

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో కిరాణా షాపుల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కొల్లూరి శంకర్ వద్ద 75,150, దారం సోమనాదం వద్ద నుంచి 11200 విలువ గల గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.ఈ దాడుల కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, సిఐ రాజు, సిబ్బంది భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పీసీసీ కార్యదర్శి అయూబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి మహమ్మద్ అయుబ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల అయుబ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో రెండు ఎకరాలలోపు భూమి ఉన్న 92,024 మంది రైతుల ఖాతాలలో ప్రభుత్వం రూ.56,23,30,600 జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు కొండా సురేఖ సీతక్కు అయుబ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. బుధవారం మండలంలోని ల్యాబర్తి గ్రామంలో ఇసుక డంపులను వరంగల్ సీపీ పరిశీలించారు. భూగర్భ జలాల్లో నీరు ఇంకిపోతుందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఎలాంటి వారైనా ప్రభుత్వ అనుమతి లేనిది ఇసుకను తీయొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపెందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమాయ్యారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

మాజీ ఎమ్మెల్యే రమేష్‌కు పరామర్శ

నవతెలంగాణ పర్వతగిరి



వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం 10వ రోజు కార్యక్రమంలో భాగంగా టేస్కాబ్ చైర్మెన్ మారినేని రవీందర్‌రావు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు ఏర్పుల శ్రీనివాస్, చిన్నపాక శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు ఏకాంతం,గుజ్జ సంపత్‌రెడ్డి, రతన్‌రావు, తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఇల్లందుల సుదర్శన్, అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు, ముఖ్య నాయకులు బొట్ల మధు, జనగాం చంద్రమౌళి, రమేష్, బూర శ్యామ్, చీమల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలి

సీఐటీయూ నాయకులు రామస్వామి, సాగర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకుని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, అధ్యక్షుడు మాలోతు సాగర్ అన్నారు. బుధవారం ఉర్సు గుట్ట సమీపంలోని ఆ పార్టీ కార్యాలయంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బిల్డింగ్ కార్మికులు 50వేల వరకు ఉన్నారని, వారందరికీ కార్మిక శాఖ నుండి వచ్చే సంక్షేమ పథకాలు వర్తించాలంటే లేబర్ కార్డు తీసుకోవాలన్నారు. జిల్లాలో మండల కేంద్రాలలో ఉన్న బిల్డింగ్ కార్మికులందరినీ ఐక్యం చేసి సిఐటియు జెండా కింద చేర్చి, వారి సమస్యలపై పోరాటం నిర్వహించి హక్కులను సాధించే దిశగా ప్రయత్నం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బ్రహ్మాచారి, గణిపాక ఓదెలు, సంపత్, రాజు, స్వప్న, రఘుపతి, మారయ్య, లక్క సతీష్, రాజు, రమేష్, బిక్షపతి రంజిత్, పాల్గొన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమస్యలే ప్రచారాస్త్రాలు

ప్రచారం ముమ్మరం
కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎటు వైపు..?
గెలుపోటములను నిర్ణయించే ఓట్ల చీలిక

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది. టిఎస్ యుటిఎఫ్ నుండి పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ముందే ప్రకటించిన యుటిఎఫ్ శ్రేణులు ప్రచారంలోనూ ముందంజలో వున్నాయి. ఈ నెల 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ కావడంతో ఆ రోజు బరిలో ఎవరెవరుంటారనేది బహిర్గతం కానుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 12 జిల్లాల్లో 200 పోలింగ్ స్టేషన్లుండగా, 25,797మంది ఓటర్లున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2019లో బీఆర్ఎస్ మద్దతులో బరిలోకి దిగిన పూల రవీందర్‌ను యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఓడించారు. బీఆర్ఎస్ హవా వున్నా 'పూల' ఓటమిని ఆపలేకపోయారు. ఇదిలావుంటే ఈ ఎన్నికలను ఈసారి పిఆర్‌టియు టిఎస్, బిజెపి సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈసారి ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి సత్తా చాటాలని పిఆర్‌టియు టిఎస్, బిజెపి ఉవ్విళ్లూరుతున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను బరిలోకి దించలేదు. ఎవరికి మద్దతు పలుకుతాయనేది సస్పెన్స్‌గా మారింది. రంగంలో 23మంది అభ్యర్థులున్నారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి చట్టసభల్లో ప్రశ్నించే గొంతుగా పేరొందారు. శాసనమండలిలో విద్యా రంగ సమస్యలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, యూనివర్సిటీల సమస్యలపై తనదైన శైలిలో గళం విప్పి గుర్తింపు పొందారు. ఈ సారి ఎన్నికల్లోనూ ఆయన అభ్యర్థిత్వం ముందే ఖరారు కావడం అనుకూలాంశం కాగా, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలో వామపక్ష భావజాలం వున్న ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలుండడం నర్సిరెడ్డికి కలిసొచ్చే అంశం నర్సిరెడ్డికి టిపిటిఎఫ్ మద్దతును ప్రకటించింది. యుటిఎఫ్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తుంది. 2013లో పిఆర్‌టియు అభ్యర్థి పూల రవీందర్ గెలిచినా, 2019లో యుటిఎఫ్ నర్సిరెడ్డి చేతిలో ఓటమి చవిచూశారు.

రంగంలో ముగ్గురు పిఆర్‌టియు నేతలు

టీచర్ ఎమ్మెల్సీ బరిలో పిఆర్‌టియు పూర్వరంగం వున్న నేతలే ముగ్గురు బరిలో వుండడం ఆసక్తికరంగా మారింది. పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి రంగంలో వుండగా, టీచర్స్ జాక్ అభ్యర్థిగా పూల రవీందర్ పోటీ చేస్తున్నారు.పూల రవీందర్ గతంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. బిజెపి నుండి బరిలోకి దిగిన పులి సరోత్తంరెడ్డి పిఆర్‌టియు మాజీ అధ్యక్షులు కావడం గమనార్హం. వీరే కాకుండా టిపిఆర్‌టియు అధ్యక్షులు జి. హర్షవర్ధన్‌రెడ్డి పోటీలో వున్నారు. టిపిసిసి అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? లేదా? అన్న సస్పెన్స్ కొనసాగుతుంది. ఏదేమైనా పిఆర్‌టియు నేపథ్యం వున్న నేతలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రంగంలోకి దిగడంతో ఆ యూనియన్ ఓట్లు చీలక తప్పని పరిస్థితి నెలకొంది. ఇదిలావుంటే బిసి బహిరంగసభను ఇటీవల హన్మకొండలో నిర్వహించారు. బిసి అభ్యర్థులకే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. ఈ నినాదం ఏ మేరకు పనిచేస్తుందో చూడాలి మరీ.

జిల్లా	పోలింగ్ స్టేషన్లు	పురుషులు	మహిళలు	మొత్తం
వరంగల్	13	1,474	878	2,352
హన్మకొండ	15	2,943	2,272	5,215
జనగామ	12	614	388	1,002
మహబూబాబాద్	16	1,112	551	1,663
భూపాలపల్లి	7	215	114	329
ములుగు	9	405	223	628
మొత్తం	72	6,763	4,426	11,189



కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎటువైపు..?

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్‌ల మద్దతు ఎటువైపు అనేది ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ నియోజకవర్గంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి టిపిఆర్‌టియు అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఆయనకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా ? లేదా? తేలలేదు. ఇదిలావుంటే బిఆర్ఎస్‌కు చెందిన 'కుడా' మాజీ ఛైర్మెన్ సుందర్‌రాజ్‌యాదవ్ బరిలో వున్నారు. ఆయనకు బిఆర్ఎస్ మద్దతు ఇస్తుందా? లేదా? ప్రకటించలేదు. దీంతో ఈ రెండు పార్టీలు ఎన్నికలకు దూరంగా వున్నా ఎవరికి మద్దతు ప్రకటిస్తాయనే విషయంలో అయోమయం నెలకొంది.

ఓట్ల చీలికే ప్రధాన సమస్య

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల చీలిక గణనీయంగా జరిగే అవకాశముంది. పిఆర్‌టియు పూర్వరంగమున్న నేతలే ముగ్గురుండడంతో ఓట్లు గణనీయంగా చీలే అవకాశం స్పష్టంగా గోచరిస్తుంది. అదే జరిగితే పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి పరిస్థితి ఆందోళనకరంగా మారే ప్రమాదం లేకపోలేదు. పిఆర్‌టియు ఓటర్లు అటు పింగిళి శ్రీపాల్‌రెడ్డితోపాటు పూల రవీందర్, పులి సరోత్తంరెడ్డి వైపు కూడా మొగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఉమ్మడి వరంగల్‌లో 11 వేల 189 మంది ఓటర్లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల్లో 72 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 11వేల 189 మంది ఉపాధ్యాయ ఓటర్లున్నారు. ఇందులో అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 5,215 మంది ఓటర్లుండగా, అత్యల్పంగా భూపాలపల్లి జిల్లాలో కేవలం 329 మంది ఓటర్లు మాత్రమే వున్నారు.

సమస్యలే ప్రచారాస్త్రాలు

ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలనేకం వున్నాయి. ఆ సమస్యలే ఈ ఎన్నికల్లో ప్రచారాస్త్రాలుగా మారుతున్నాయి. శాసనమండలిలో మా సమస్యలపై గొంతెత్తేవాళ్లకే ఓటని ఓటర్లు బహిర్గతంగాన వ్యాఖ్యానిస్తున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి 5విడతల డిఎలు నేటికీ పెండింగ్‌లో వుండడం పట్ల తీవ్ర ఆగ్రహంతో వున్నారు. 2023 జూలై నుండి పిఆర్‌సి అమలు చేయాల్సి వున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్నా నేటికీ పిఆర్‌సి అమలు ఊసే లేదు. అదేవిధంగా కెజిబివి ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్‌ను ఇవ్వాల్సి వుంది. గురుకులాల్లో విధులకు సంబంధించిన పని వేళలు మార్చాలని అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. గురుకులాల్లో ఉదయం 7గంటలకు విద్యాబోధన ప్రారంభిస్తుండడం పట్ల అందులో పని చేసే ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఉదయం 9గంటలకు గురుకులాల్లో విద్యాబోధన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గురుకుల ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో కాకతీయ విశ్వ విద్యాలయం, మహాత్మగాంధీ యూనివర్సిటీలున్నాయి. యూనివర్సిటీల్లో ఖాళీగా వున్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్య కుంటుపడుతుంది. ఈ సమస్యలనే ప్రచారంలో అభ్యర్థులు ప్రధానంగా ప్రస్తావిస్తూ మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీనిస్తున్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ-వరంగల్



యువత సరదా కోసం డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా సూచించారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులచే రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్‌యూజే (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్ యూనియన్ భాద్యులతోకలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత నీరు గారిపోతున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత కెరీర్ సర్వనాశనం అవుతోందన్నారు. అనంతరం వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి అతిథులను స్వాగతించి శాలువా మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్, తహశీల్దార్ ఎండీ ఇక్బాల్, కెఎంసి ప్రిన్సిపల్ రామ్‌కుమార్‌రెడ్డి, సీఐలు గోపి, షుకుర్, వెంకటరత్నం, రమేష్, ట్రాఫిక్ సీఐ రామకష్ణ, నార్కోటిక్ సీఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ స్పెల్‌బీ పోటీల్లో.. విజడమ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నర్సంపేట



రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీల్లో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపర్చి బహుమతులను గెలుచుకున్నారు.ఈ నెల 11న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వివిధ జిల్లాకు చెందిన 70మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి అల్లి అర్జున్ రాష్ట్రస్థాయి సూపర్ సీనియర్‌ల విభాగంలో ప్రథమ స్థానాన్ని దక్కించుకొని రూ.10,116 నగదు బహుమతిని, ట్రోఫీ గెలుచుకోగా ఇదే సూపర్ సీనియర్‌ల విభాగంలో 9వ తరగతికి చెందిన దీపక్ అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచి రూ.2,116నగదు బహుమతితో పాటు ట్రోఫీ సాధించాడు. జూనియర్‌ల విభాగంలో 3వ తరగతికి చెందిన రాయిడి హిమచరితారెడ్డి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని గెలుచుకొని రూ.5,116ల నగదు, ట్రోఫీని కైవసం చేసుకొన్నాడు. వీరితో పాటు 10వ తరగతికి చెందిన సాయికిరణ్, 7వ తరగతికి చెందిన రిత్విక, సమన్విత, 6వ తరగతికి చెందిన సాత్రిన్, 3వ తరగతికి చెందిన వాత్సల్య, 2వ తరగతికి చెందిన అర్జున్ కృష్ణ ప్రోత్సాహక బహుమతులను దక్కించుకున్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి జయరాజ్, గేయ రచయిత యస్పాల్, అక్షర నిర్మాణం ఫౌండేషన్ చైర్మన్ మంచాల నాగరాజు, నిర్మలారాజన్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ప్రతిభను కనపర్చి బహుమతులను గెలుచుకోవడం గర్వకారమని పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్, కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్ అన్నారు. విద్యార్థులను, గైడ్ టీచర్ వీరభద్రయ్య, రాజేంద్ర ప్రసాద్, చెన్నస్వామి, దివ్య జ్యోతి, పృథ్వీ, సునితను అభినందించారు. అకడామిక్ ఇన్‌చార్జి నాజియా ఇక్బల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

నవతెలంగాణ-నల్లబెల్లి



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని, దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారెంటీలను అమలు చేయించి మాట్లాడాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి మాట్లాడుతూ రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నిండా ముంచిందని విమర్శించారు. స్కీముల గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు, బీఆర్ఎస్ అంటేనే స్కీములు, కాంగ్రెస్ అంటేనే స్కాములు అన్నారు. మండలంలో 25మందికి పంట నష్ట పరిహారం కింద ఎకరాకు పదివేల రూపాయలు మంజూరు చేసినా ఇప్పటి వరకు రైతులకు ఇప్పించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ముఖ్యమంత్రితో సఖ్యత లేని ఎమ్మెల్యే నర్సంపేట అభివద్ధిని మళ్లీ వెనక్కి వెళ్లేలా చూస్తున్నాడని అన్నారు. ఎన్నికల కోసం గ్రామసభలు పెట్టి జనం చేత చీకొట్టించుకున్నారని, పంచాయితీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, ఎం మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ పర్యవేక్షణలోని శివరాత్రి ఉత్సవాలు

హైకోర్టు ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీకాశీ విశ్వేశ్వర రంగనాథ ఆలయ అభివద్ధి కమిటీ పర్యవేక్షణలో ఈ నెల 28వ తేదీ వరకు మహాశివరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు బుధవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోనె జగదీశ్వర్ మాట్లాడుతూ గత 20ఏండ్ల నుంచి దేవాలయాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని కాశీవిశ్వేశ్వర రంగనాథ ఆలయాల అభివృద్ధి కోసం పని చేస్తున్న క్రమంలో నాలుగు నెలల క్రితం దేవాదాయ శాఖ ఇట్టి ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ అభివద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, దేవాలయ కమిటీ ప్రతినిధులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా దేవాలయ బాధ్యతలను ఈ నెల 28వరకు పూర్వ ఆలయ అభివృద్ధి కమిటీ శివరాత్రి మహోత్సవాలను చూడాలని ఉత్తర్వులు వెలువరించినది.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
నర్సంపేట
H.M.O.P 44/2024
Between :-
కోంకాల రాజేశ్ కుమార్ ...వాది
మరియు
కోంకాల రాణి ...ప్రతివాది
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీమతి కోంకాల రాణి గారి మీద, వారి యొక్క భర్త గారు యగు శ్రీ కోంకాల రాజేశ్ గారు నర్సంపేట సీనియర్ జడ్జి కోర్టు నందు కేసు వేసియుండిరి. అది తేది. 07-03-2025 రోజున కోంకాల రాణి గారి హాజరు కోసం ఉన్నది. కావున సమస్త ప్రజలకు తెలియజేయనైనది.
హాజరు తేది: 07-03-2025
కొమ్ము రమేష్ యాదవ్
M.A., LLB, MSW.
న్యాయవాది - నర్సంపేట

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 1022 OF 2024
Between:
Choula Bhavani and others ...Plaintiffs
And
State of Telangana rep. by District Collector, Hanumakonda and others ...Defendants
NOTICE
To
D-3) To whomsoever it may concern
Please take notice that the above suit vide O.S.No.1022/2024 filed by the plaintiffs for declaration to declare them as legal heirs of the deceased late Choula Kalyan Chakravarthi, S/o. Janardhan and the same is posted for appearance on **24-02-2025**, if anybody have any claims or objections, they may appear on **24-02-2025** either in person or through an advocate before the Hon'ble I Addl. Junior Civil Judge Court, Hanumakonda at 10.30 AM. If anybody fails to appear on 24-02-2025 the matter will be decided as per the documents available on record..
// BY ORDER OF THE COURT //
SHAIK ABDUL NABI
MOHD. AZHAR
Advocates-Hanumakonda.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
W.P.NO. 24044 OF 2023
Between:
Smt.Rane Kousalya ...Petitioner
And
The State of Telengana & others ...Respondents
To,
6. Parshaboina Mallikamba, W/o. Late. Rajamamouli, Aged: 71, Occu: House wife, R/o. H. No. 20-16-28/A, Fort Warangal, Warangal District.
7. Parshaboina Gajender, S/o. Late. Rajamamouli, Aged: 53, Occu: Police Constable, R/o. H. No. 20-16-41, Fort Warangal, Warangal District.
8. Parshaboina Sadanandam, S/o. Late. Rajamamouli, Aged: 56, Occu: Pvt.service, R/o. H. No. 20-16-41, Fort Warangal, Warangal District.
9.Rane Sujatha, W/o.late. Sarangapani, D/o.Rajamouli, Aged: 51, Occu: House Wife, R/o. H. No. 20-16-63, Fort Warangal, Warangal District. 10. Vanapathi Aruna, W/o. Kishore, D/o. Rajamouli, Aged: 46 Occu: House wife, R/o. H. No. 22-5-110, Deshaipet., Warangal District.
NOTICE
Whereas the above named petitioner filed above writ petition against us. In spite of notice sent to us through Hon'ble court your are the intentionally avoiding the notices, you are directed to appear before the In The High Court For The State Of Telangana At Hyderabad, 17-3-2025 at 10:30 AM, either personally or through an advocate to submit your reply, otherwise the matter will be decided against you.
// BY ORDER OF THE COURT//
PINGALI LAKSHMI
ADVOCATE - HYDERABAD

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి న్యాయస్థానము వరంగల్ జిల్లా
దావా నెం. **661/20024**
వాద ప్రతివాదులు:-
1. గడ్డం శ్రీలత
2. గడ్డం మానస
8, గడ్డం నవతేజ్ ...వాదులు
మరియు
ఎవరికైతే వారికి మరియు ఇతరులు ...ప్రతివాదులు
నోటీసు
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా! వాది అయిన శ్రీమతి గడ్డం శ్రీలత, మానస, నవతేజ్ గార్లు పై కోర్టులో మొదటి వాది శ్రీలత గారి భర్త అయిన గడ్డం రఘువీర్ గారు తేది: 28-10-2019 రోజున పరమపదించిన కారణముగా సదరు వాదులను గడ్డం రఘువీర్ గారి వారసులుగా నిర్ణయించవలసినదిగా దావా నెం. ఓయస్.నెం.664/2024 మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వరంగల్ కోర్టు లో దావా వేసినారు. సదరు అట్టి దావాలో ఎవరికైననూ ఏ విధమైన ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్ననూ పై కోర్టులో తేది: 27-02-2025 రోజున సమయం ఉ॥10. 30 గం॥లకు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరు కాగలరు. సదరు పై తేది దాటిన తరువాత వచ్చే అభ్యంతరాలు పరిశీలించబడవు. తదుపరి కోర్టు వారు ఏ విధమైన ఆక్షేపణలు, అభ్యంతరాలు లేవని తలంచి తదుపరి చర్యలు తీసుకొనగలరు. కావున తెలియపర్చనైనది.
// కోర్టు వారి ఆదేశానుసారము//
ఇట్లు
వంచనగిరి తిరుమల్
సాంబరాజు శ్రుతి
అడ్వకేట్స్
ఇనెం. 18-1-1/ఏ, రంగశాయిపేట
వరంగల్, సెల్ నెం. 9849410960

మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి

- అడిషనల్ డీసీపీ ఎం.రవి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ నిర్మూలనకు కషి చేయాలని అడిషనల్ డీసీపీ ఎం.రవి అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ఎఫ్ఎఫ్ఎంఎం సోషల్‌సర్వీస్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన, వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రచారం కొరకు రూపొందించిన గోడపత్రికలను అడిషనల్ డీసీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ మానవ అక్రమరవాణా, వెట్టిచాకిరి అనేది ప్రజల ప్రాథమిక హక్కులను కోల్పోయేవిధంగా ఉంటుందని వాటిని గుర్తించి వాటి నిర్మూలన కొరకు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్బి ఏసీపీ పి.డేవిడ్‌రాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్న, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవాసంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్‌తోపాటు ఏహెచ్‌టీయూ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి

- న్యూశాయంపేట సూర్జిత్‌నగర్ కాలనీవాసులకు పట్టాలివ్వాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య

నవతెలంగాణ-నక్కలగుట్ట / ఎన్జీవోస్ కాలనీ



జీడబ్ల్యూఎంసీ 31వ డివిజన్ న్యూ శాయంపేట సూర్జిత్ నగర్ కాలనీవాసులకు జీవో 58 ప్రకారం పట్టాలిచ్చి, పక్క గహాలు నిర్మించాలని, ప్రభుత్వ భూములను భూకబ్జాదారుల నుండి రక్షించాలని, సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం సీపీఐ(ఎం) జిల్లా నాయకులు చుక్కయ్య మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కాజీపేట మండలంలోని న్యూ శాయంపేట ప్రాంతంలో సర్వేనెంబర్ 579లో గల ప్రభుత్వ భూమిలో ఇండ్లులేని 500 నిరుపేద కుటుంబాలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని సూర్జిత్ నగర్ కాలనీగా ఏర్పాటుచేసుకున్నారని, ఈకాలనీకి విద్యుత్‌సౌకర్యంతోపాటు విద్యుత్‌మీటర్లు, మున్సిపాలిటీ అధికారులు ఇంటినెంబర్లు, నీటిసౌకర్యం, ఓటుహక్కును ఈ ఇంటి నెంబర్ ఆధారంగానే కల్పించారన్నారు. 2015లో కొందరికి, 2024లో మరి కొందరికి మొత్తంగా 200 మందికి 58 జీవో ప్రకారం పట్టాలిచ్చారని, 300 మందికి పట్టాలి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, దీన్ని ఆసరాగా చేసుకుని భూ కబ్జాదారులు ఈ కాలనీలో మాకు కూడా భూమి ఉందని దౌర్జన్యంగా దురుసుగా ప్రవర్తిస్తూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జాదారుల నుండి కాలనీభూమిని కాపాడి సరిహద్దులను నిర్ణయించి కాలనీ వాసులందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద పక్కా గహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు.

లేనిపక్షంలోసీపీఐ(ఎం) పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిపి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, కారుఉపేందర్, వంగ సదానందం, ధర్నా ప్రభాకర్, గజవెల్లి మొగిలి, కుర్ర కృష్ణ, సమ్మయ్య, రవీందర్, కుంచాల అంకయ్య, తొగరి చిన్నయ్య, మూడవ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకాపర్లు అప్రమత్తంగా ఉండాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య

నవతెలంగాణ-ఐనవోలు



గొర్రెలు మేకల పెంపకందార్లు హైన జంతువు పట్ల అప్రమత్తంగా ఉండి గొర్రెలు మేకలను రక్షించుకోవాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, మండలం ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజుయా దవ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన కడాబోయిన లింగయ్య మాట్లాడుతూ హైన జంతువు మండలంలో సంచరిస్తూ లేగదూడలపై దాడిచేస్తూ చంపి వేస్తున్నాదని గొర్లను అడవిలో మంద పెట్టే సమయంలో గొ ర్రెలకాపరులు అప్రమత్తంగా ఉండి రక్షించుకోవాలన్నారు. గతంలో కూడా రంగారెడ్డి. మహబూబ్‌నగర్ జిల్లాలో వేలాది గొర్రెలను చంపి హనుమకొండ జిల్లాలోకి ప్రవేశించి ఇప్పటికే ఒకేసారిమందపై దాడిచేసి 25 గొర్రెలను చంపిమెరుపు వేగంతో పారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేరాలు,మండల అధ్యక్ష కార్యదర్శులు పిడుగు దయాకర్, రైతు సంఘం అధ్య క్షులు నాగరాజు, లెంకల నరసయ్య, పిడుగు సంపత్, నలబెట్లా రాజకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్స్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు ప్రారంభమయ్యాయి. 12 దేశాల్లో ప్రపంచస్థాయి వైద్యసేవలను అందిస్తున్న ప్రఖ్యాత మెడికవర్ హాస్పిటల్స్ వారు వరంగల్ హంటర్‌రోడ్డులోని తమ 300 పడకల ఆసుపత్రికి రాజీవ్ ఆరోగ్యశ్రీతో అనుసంధానిస్తున్నామని తెలిపారు. అనంతరం సెంటర్‌హెడ్ నమ్రత మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిసర ప్రాంతవాసులకు గొప్ప శుభవార్త అని అన్నారు. పేద ప్రజలు కూడా కార్పొరేట్ వైద్యం అందుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా గుండె చికిత్సలు, గుండె ఆపరేషన్లు, మూత్ర సంబంధిత సమస్యలకు వైద్యం ,కిడ్నీ ఆపరేషన్లు, డయాలసిస్ సేవలు, మెదడు ఆపరేషన్లు, క్యాన్సర్ వైద్య సేవలు మెడికల్, సర్జికల్ ఆంకాలజీవంటి ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా పొందవచ్చునన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ రీజినల్ హెడ్ పగడాల రవి కుమార్, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హరిజన స్టోన్ కట్టర్ అధ్యక్షుడిగా బొడ్డు భాస్కర్

నవతెలంగాణ-ధర్మసాగర్



హరిజన స్టోన్ కట్టర్ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ ధర్మసాగర్ మండల అధ్యక్షులుగా బొడ్డు భాస్కర్‌ను ఉపాధ్యక్షులుగా బొడ్డు రణధీర్, కార్యదర్శిగా ధారా పేతురు, డైరెక్టర్లుగా బొడ్డు అశోక్ చిలుక రాఘవులు, రాజారపు మరియలను నియమించినట్లు జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సత్యానంద్ బుధవారం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు బొడ్డు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల ఆర్డినెన్స్ ప్రకారం ఎన్నికల అధికారి ఎన్నికలను నిర్వహించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని హరిజన స్టోన్ కట్టర్ కార్మికుల రిజిస్ట్రేషన్ నెంబర్ 941-ఎఫ్ఆర్ చేసుకున్నామన్నారు. కొన్నేళ్లుగా మండల కేంద్రంలో వారసత్వంగావచ్చినటువంటి బండలను కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నా మాకు ప్రభుత్వపరంగా రావలసిన వాటను మాకు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బొడ్డు హెడ్ బెడ్, నక్క ప్రతాప్, మేకల బిక్షపతి, కొట్టే కమల తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లి తల్లిదండ్రుల ఆశ యాలను నెరవేర్చాలని విద్వాన్ కళాశాల డైరెక్టర్లు బందువెంకట్, మహిపాల్‌రెడ్డి, ఎం.జగదీష్ అన్నారు. హనుమకొండ భీమా రంలో జగతి గార్డెన్‌లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఘనంగా వీ డ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించా రు. ముఖ్య అతిథులుగా విద్వాన్ కళాశాల డైరెక్టర్లు మాట్లాడుతూ విద్వాన్ కళాశాల 21 సంవత్సరాలుగా వి ద్వాన్ జూనియర్ కళాశాల నిర్విరామంగా విద్యార్థుల విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపడం కోసం ఐఐటి మెడిసిన్ ర్యాంకులు సాధిస్తూ విజయం పరంపర సాగుతుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను సామాజిక బాధ్యతను దేశభక్తిని పెంపొందించి సమాజంలో ఉన్నతమైనటు వంటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

నీ గ మ్యం ఎంత ఎత్తులో ఉన్నప్ప టికీ దానిని చేరుకునేమార్గం మాత్రం నీ కాళ్ల క్రిందనే మొదలవుతుదని దానికి అనుగుణంగా మననడవడిక మార్చుకుంటూ బంగారు భవిష్యత్తు ఏర్పరచు కోవాలని తెలిపారు. ప్రస్తుతకాలంలో విద్యార్థులు అన్నిరంగాల్లో ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బెల్టుషాపులు అరికట్టాలని వినతి పత్రం

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మండలంలో జోరుగా సాగుతున్న బెల్టుషాపుల దందాను అరికట్టాలని కోరుతూ సామాజిక కార్యకర్త రాజ్‌కుమార్ ఎక్సైజ్ ఎస్ఐకి బుధవారం వినతిపత్రం అందించారు. విచ్చలవిడి బెల్టు షాపులతోనే వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని మద్యానికి బానిసలైన వారి కుటుంబాలు పూటగడవక పస్తూలుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలని ప్రజాల ప్రాణాలకు ముప్పుగా తయురువుతున్నా మధ్యాన్ని అరికట్టలని ఎక్సైజ్ ఎస్సై రమాదేవికి వినతి పత్రం సమర్పించానని తెలిపారు.

జేఈఈ మెయిన్ సెషన్-1 ఫలితాల్లో 'రెజోనెన్స్' విజయఢంకా



నవతెలంగాణ-నయీంనగర్

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ మెయిన్ సెషన్-1 ఫలితాల్లో వరంగల్ రెజోనెన్స్ కి చెందిన 8 మంది విద్యార్థులు 99 కంటె ఎక్కువ పర్సంటైల్, 54 మంది విద్యార్థులు 95పర్సంటైల్ పైన, 118 మంది విద్యార్థులు 90 పర్సంటైల్‌కి పైగా స్కోర్‌సాధించి ఎప్పటిలాగే రెజోనెన్స్ సత్తా చాటారు. ఎం.చరణ్ తేజ (250310367979) 99.89 పర్సంటైల్ తో పాటు ఫిజిక్స్ సబ్జెక్టులో 100 పర్సంటైల్ సాధించాడు. బి.వెంకట్‌జశ్వంత్ (250310109909) 99.66 పర్సంటైల్, సిహెచ్.సాయిదత్తు (250310524695) 99.59 పర్సంటైల్, కె.శీర్షిజ్ (250310722368) 99.56 పర్సంటైల్, వి.శశికౌశిక్ (250310259297) 99.48 పర్సంటైల్, ఎండి.ఉర్ రహ్మాన్ (250310481295) 99.27, వి.విఫణి హర్షిత్ (250310134741) 99.26పర్సంటైల్,వి.రాజశేఖర్ (250311116025) 99.25 పర్సంటైల్ సాధించారు.

వీరే కాకుండా చాలా మంది రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఎన్ఐటీల్లో సీటు సాధించడానికి కావల్సిన పర్సంటైల్ సాధించారని రెజోనెన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను రెజోనెన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఘన విజయం వెనుక తమ విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, తమ ఫ్యాకల్టీ బోధనా సామర్థ్యం, విద్యార్థుల శ్రద్ధ దాగి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ రెజోనెన్స్ యాజమాన్యం, ఫ్యాకల్టీ అహర్నిశలు తమ వెంటే ఉండి తమకోసం శ్రమించి తాము విజయం సాధించేలా ప్రోత్సహించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెజోనెన్స్ వరంగల్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏఓ లెక్కల రమ్యరెడ్డి, అకడ మిక్ డీన్ బిఎస్.గోపాలరావు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అందరికి అందుబాటులోకి ఆధునిక వైద్యసేవలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ భీమారం రోడ్డు కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు ఎదురుగా ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన యశస్వి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో అందరికి అందుబాటులో ఉండే వైద్య సౌకర్యాన్ని కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జీ.చైతన్య, డాక్టర్ పత్వి మాట్లాడుతూ ప్రధానంగా గైనిక్ సమస్యలతో బాధపడే వారికి గైనిక్ సర్జరీ, అనేస్తేసియాకాస్మొటిక్ గైనిక్ లాంటి వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ల్యాప్రోస్కోప్ ద్వారా అపెండెక్స్,నరాల వాపులు తదితర వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు.

తమ ఆసుపత్రి వైద్య సేవలను నగర ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్



సిరంగి సునీల్‌కుమార్, జక్కులరజిత వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ(ం)



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట ఎంఎస్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) ఎంఎస్‌నగర్ ముఖ్య నాయకుల సమావేశం మండల కమిటీ సభ్యులు సంటి రవి అధ్యక్షతన బుధవారం మడికొండలో నిర్వహించగా ఓరుగంటిసాంబయ్య మాట్లాడుతూ గత 20ఏళ్లుగా మడికొండ మెట్టుగుట్టవెనుక ప్రాంతంలో సుమారు 500 కుటుంబాలు గల ఎంఎస్ నగర్ కాలనీవాసులకు ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు అనేక వాగ్దానాలు చేసే ఎమ్మెల్యే, కార్పొరేటర్ అభ్యర్థులు ఎన్నికలయ్యాక అభివృద్ధిని మరిచారన్నారు. ఇంటి నెంబర్లు కేటాయించిన కార్పొరేషన్ అధికారులు అభివద్ధిని మాత్రం మరిచారని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వీరికి ఓటు హక్కు కల్పించి ఎన్నికల్లో లబ్ధి పొందుతున్న ప్రజా ప్రతినిధులు ఈ కాలనీ అభివద్ధిపై దష్టి సారించాలని, గత ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు హడావుడిగా సీసీరోడ్లు శంకుస్థాపన చేసిన నాటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఒక్క మెటల్ రోడ్డుమాత్రమే వేసి ఆపివేసి ఎన్నికల్లో ఓడిపోయారని, ఆ సీసీ రోడ్లు నేటికీ ప్రారంభించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకొని ఆ నిధులను విడుదల చేయించి తక్షణమే సీసీరోడ్లు నిర్మించి, డ్రైనేజీ కాలువలు కట్టివ్వాలని, 58 జీవో ప్రకారం గుడిసెవాసులందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం ద్వారా పక్కాగృహాలు నిర్మించాలని, కార్పొరేషన్ అధికారులు మున్సిపాలిటీ పైపులైను వేయాలని, మిషన్ భగీరథ పైపులైను వేసి ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేయాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అందరికీ రేషన్ కార్డులు, అన్ని రకాల పింఛన్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేసి వీరిని ఆదుకోవాలని లేనిచో రాబోవు కాలంలో ఈ కాలనీ అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, పార్టీ నాయకులు అక్కెల్లి కట్టయ్య, కళింగపట్నం దశరథ రావు, మంతెన పాల్‌రాజ్, కట్టోజు భాస్కరాచారి, మంతెన రవీంద్ర, పవన్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ కులగణన దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కులగణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుదవారం పరకాల పట్టణంలోని మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో పరకాలటౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తతంగా తీసుకెళ్లాలనీ,అలాగే కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు.

అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రె



స్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనతగా చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న పేదప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేదల గుండె చప్పుడే కాంగ్రెస్ పార్టీ అని, పేదలను అన్ని విధాలుగా ఆదుకునే పార్టీయే హస్తం పార్టీ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకు మేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, రూరల్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టుకూరి దేవేందర్ రెడ్డి, నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ లు ఒంటె రామ్మూర్తి, పాడి కల్పన దేవి, తక్కల్లపల్లి స్వర్ణలత, ఈర్ల చిన్ని , నలబోల కష్ణయ్య, కౌన్సిలర్స్ మడికొండ సంపత్‌కుమార్, సంతోష్, నల్లుల జ్యోతిఅనిల్, పసుల లావణ్య రమేష్, మర్క ఉమాదేవి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ -2025 ఫలితాల్లో 'మోషన్' ప్రభంజనం

నవతెలంగాణ-నయీంనగర్



దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్-2025(సెషన్-1) లో మంగళవారం వెలువడినఫలితాల్లో మోషన్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేసినట్లు మోషన్ విద్యాసంస్థల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఈ ఫలితాల్లో గుడి వంశీప్రియ 97.56, గుండబోయిన అశ్విత 95.88, కొండపాక ప్రహర్షిత 92.53, ముడుతనపల్లి సహస్ర 92.34, భూర్ణ వర్షిత 91.52, సామంతుల శ్రీనిధి 90.02పర్సెంటైల్ సాధించి మోషన్ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో నిలబెట్టినట్లు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత అత్యుత్తమైన మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దామని పేర్కొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడమే 'శివాని' లక్ష్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యమే. కానీసాధారణ విద్యార్థులనుర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం. నేడు ప్రకటించిన జెఈఈ మెయిన్స్ సీజన్-1 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. కే.శ్రీతేజ 97.97,జి.రమేష్ 95.88, జి.తరుణ్ 95.66, ఎస్.అన్విక 95.30, ఎండి.అన్వర్‌పాషా 94.84 సాధించారు. గత కొన్నేళ్లుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన జెఈఈ మెయిన్స్ సీజన్-12025 ఫలితాలలో మరోసారిచరిత్రనుతిరగరాస్తూ మంచి పర్సంటైల్ సాధించిన శివాని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టీ.స్వామి, ప్రిన్సిపాల్స్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టీ.రాజు, ఎస్.రమేష్, ఏ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డి, అభినందనలు తెలిపారు.

ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కతజ్ఞతలు తెలియజేసారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్‌భవన పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివరాత్రి పండుగ వేళ ఐనవోలు దేవాలయంలో బందోబస్తు వివరాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను సీపీ అడిగితెలుసుకున్నారు. సీపీ వెంట ఏసీపీ తిరుపతి తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదు నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పిఆర్‌సి, పెండింగ్ డీఏలు వెంటనే ఇచ్చేలా ప్రభుత్వం పైఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర సంఘాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులన్నీ ఈఆర్థిక సంవత్సరంలోనే ఉద్యోగులకు అందేలా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కేంద్ర సంఘాన్ని కోరారు.

ఆసుపత్రిని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-దామెర



దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ స్టోర్‌ని ల్యాబ్, ఆయుష్ క్లినిక్ ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలని పరిశీలించారు. అనంతరం పిహెచ్ సి డాక్టర్ మహేంద్రను ఎంసిహెచ్, ఎన్‌సీడీ కార్యక్రమాల గురించి ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీల నమోదు గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో గర్భిణీలు ప్రసవం అయ్యేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇఫ్తార్ అహ్మద్ ఎన్సిడి, అశోక్‌రెడ్డి, మాధవరెడ్డి సి హెచ్ఓ, రవీందర్ సీనియర్ అసిస్టెంట్, సూపర్వైజర్ శ్రీకాంత్, ఫార్మసిస్ట్ రాజేశ్వరి, హేమంత్ కుమార్ ఎన్సిడి, స్టాఫ్‌నర్స్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రేవూరి ప్రభాకర్‌రెడ్డి తండ్రి, నరసింహారెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎవరు సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి, మాజీ కుఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్ , టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వయంపాలన

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో రాజేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ బి సమ్మయ్య, ఉపాధ్యాయులు సదన్ లాల్,పరుశురాం, నరహరి, భగవతి, పద్మ, హరిలాల్, లక్ష్మణ్, వసతి గహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుట్కా విక్రయదారుడి అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు



ప్రభుత్వ నిషేధిత గుట్కా, పోగాకు ఉత్పత్తులను అక్రమంగా దుకాణాల్లో విక్రయిస్తున్న దుకాణదారుడిని బుధవారం ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని అక్కంపేటలోని దుకాణాల్లో నిషేధిత గుట్కాలు, తంబాకు ప్యాకెట్లను అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీస్‌సిబ్బంది బుధవారం తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీల్లో అక్కంపేటకు చెందిన ఎండి.మోయినోద్దీన్ దుకాణంలో రూ.7948లు విలువైన గుట్కా, అంబర్‌ప్యాకెట్లు లభించాయి. నింది తుడిని అదుపులో చేసుకుని స్వాధీనం చేసుకొని గుట్కా, తంబాకు ప్యాకెట్లను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ కొనసాగుతుందని సిఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

బయ్యక్కపేటలో ఘనగా మండెమిలిగే పండుగ

నేడు సమ్మక్క రాక



నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలం సమ్మక్క వనదేవత పుట్టినిల్లు బయ్యక్క పెట్ గ్రామంలో బుధవారం మండే మె లిగే పండుగ సమ్మక్క ఆడబిడ్డలుగా కొలిచే చందవంశీలు ఘనంగా నిర్వహించారు. గుడిలో పూజా సామాగ్రిని శుద్ధి చేసి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఊరు పొలిమేరలో ద్వారా స్తంభాలు కట్టి గ్రామ నిర్బంధం చేసి పూజలు చేశారు. సమ్మక్క పుట్టినిల్లు బయ్యాక్క పేటలో నేడు దేవుని గుట్ట నుండి సమ్మక్క వనదేవతను గద్దె పైకి రానుంది. భయ్యాక్కపేటలోనూ మినీ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. చందా వంశీయులు అన్ని ఏర్పాట్లు చేశారు. చందా గోపాల్‌రావు, చందా రఘుపతిరావు, కళ్యా ణ్‌రావు, చందపరమయ్య, గణేష్, వెంకటేశ్వర్లు, వడ్డెలు సిద్దబోయిన చలమయ్య, కృషా?రావు ఆలం సమ్మయ్య గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో కిరాణం షాపు దగ్ధం

నవతెలంగాణ-గోవిందరావుపేట

అగ్ని ప్రమాదంలో కిరాణం షాపు దగ్ధమైన సంఘటన మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పస్రాలోని మొద్దులగూడెం రహదారి వెంట శ్రీ విజయ కిరాణం జనరల్ స్టోర్స్ ఉంది.పూర్తిగా దగ్ధమైంది. షాపు యజమాని బోళ్ల అశోక్ మినీ మేడారం జాతర సందర్భంగా వనదేవతల దర్శనం కోసం వెళ్లాడు. ఈక్రమంలో షాపు నుంచి దట్టమైన పొగలు వచ్చాయి. స్తానికులు ములుగు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వగా సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అశోక్ భార్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా సంఘం సభ్యుల నుండి డబ్బులు సేకరించి చెల్లించేందుకు సిద్ధంగా ఉంచిన 1,40,000తోపాటు షాపులో ఉన్న మరికొంత నగదు కూడా పూర్తిగా కాలిపోయిందని బాధితులు తెలిపారు. మినీ మేడారం సందర్భంగా రెండు రోజుల క్రితమే సుమారు రూ.4లక్షల సరుకు దించుకున్నామని, సుమారు రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. స్థానికులు, పలు రాజకీయ పార్టీల నాయకులు అగ్ని ప్రమాద స్థలాన్ని చూసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మేడారం చిన్న జాతర షురూ...









నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మ చిన్న జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. రెండేళ్లకోసారి జరిగే మాహా జాతర తర్వాత సంవత్సరం జరిగే మినీ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా, వివిధ ప్రాంతాల నుండి, రాష్ట్రాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు- గోవిందరాజు వనదేవతలకు బంగారాన్ని (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మినీ జాతర ఈ నెల 15 వరకు కొనసాగనుంది. అధికారులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర జాతర పరిసరాలను వివిధ శాఖ అధికారులతో సందర్శించి పరిశీ లించారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ముందస్తు చర్యలు చేపట్టారు. మేడారంలో అసాంఘిక కార్యక్రమాలు, క్రైమ్‌లు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1000మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ద్విచక్ర వాహనాల ద్వారా, కంట్రోల్ రూమ్‌లో నిరంతరం పరిశీలిస్తూ సందర్శకులు సురక్షితంగా వనదేవతలను దర్శించుకుని వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టారు.



సిఎండి వరుణ్ రెడ్డి మినీ జాతరను ముందస్తుగానే సందర్శించిన నాటి నుంచి భూపాలపల్లి ములుగు జిల్లాల ఎస్ఈ మల్సూర్ నాయక్, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు నిరంతరం జాతరలో ఉంటూ చర్యలు చేపట్టారు. మేడారం మినీ జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 200 బస్సులు 400 సర్వీసులు నడుపుతున్నారు. సందర్శకులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులు ర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. ఎమర్జెన్సీ కోసం 108 వాహనాలు అందుబాటులో ఉంచారు. అలాగే ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, అధ్యక్షులు సిద్ధబోయిన భోజారావు, ప్రధాన పూజరి రానా రమేష్ లు దగ్గర ఉండి సకల సౌకర్యాలు కల్పించారు.వనదేవతల దర్శనాలను సులువుగా జరిగేలా చర్యలు చేపట్టారు. గద్దెల ప్రాంగణంలో కలగకుండా క్యూలైన్‌లో ఉన్నవారికి మంచినీటి సౌకర్యం కల్పించారు. తప్పిపోయిన సందర్శకుల కేంద్రాలను ఏర్పాటు చేసి మైకుల ద్వారా అనౌన్స్ చేసి తప్పిపోయిన వారిని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు.

ప్రజా ప్రభుత్వంలో మైనారిటీలకు పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- సుభాష్ కాలనీలో నూతన మసీదు ప్రారంభం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో నూతనంగా నిర్మించిన మసీదును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం పెద్దలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎలాంటి సమస్య లున్నా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బాబుమియా, మస్జిద్ ఎ రజాక్ షేక్ హుస్సేన్, ఎండీ కరీం,సయ్యద్ మహబూబ్, కదీర్, మక్బుల్, మత పెద్దలు యూత్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-రేగొండ

నియంత పాలనకు చరమగీతం పాడాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఉమ్మడి రేగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండలాల అధ్యక్షులు అంకం రాజేందర్, హమీద్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. గండ్ర వెంకటరమణరెడ్డి హాజరై మాట్లాడుతూ రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని కొంతమంది రైతులకే రుణమాఫీ చేశారని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి 15 వేలరూపాయలు ఇస్తానని ఇప్పుడు 12000 అది కొంతమందికే వేశారని అన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫల మైందని అన్నారు. వడ్లకు బోనస్ రూ.500 ఇస్తానని ఇంతవరకు రైతుల ఖాతాలో వేసిన దాఖల లేవని అన్నారు. ఆసరా పెన్షన్ రూ.4000 హామీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గోరుకొత్తపల్లి నూతన మండల ఏర్పాటుకు కృషి చేశానని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా నని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అన్ని గ్రామాల్లో గెలవడం ఖాయమని ఆశా భావం వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సాంబారి సమ్మారావు, జిల్లా నాయకులు సాంబారి సాయి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, నాయకులు కుందూరు విద్యాసాగర్ రెడ్డి, హింగే మహేందర్, అబ్దుల్ రహీం, పగడాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ఉనికి కోసమే రాద్ధాంతం

- పారదర్శకంగా బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ
- వచ్చే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రాజకీయ ఉనికి కోసమే బీజేపీ, బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందంతో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ పై రాద్ధాంతం చేస్తున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సితార గ్రాండ్ హెూటల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సి వర్గీకరణ అవగాహన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ కేంద్రంలో ఆమోదించి దమ్ముంటే బీజేపీ పాలిత ప్రాంతాల్లో వర్గీకరణ అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయి కారి ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని, దేశంలోనే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టి, కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు తెలిపారు. ఎస్సీల్లో 59 కులాలు ఉండి కూడా వర్గీకరణ జరగక ఏళ్ల తరబడి వెనకబడి పోయారని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించొద్దని అన్నారు. 2014లో బీఆర్ఎస్ సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని వారు, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్న బీఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, తోట రంజిత్, ప ద్మి మహేందర్, చిట్యాల. భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లు గుమ్మడి శ్రీదేవి, గుటోజు కిష్టయ్య, అన్ని మండల అధ్యక్షులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'సహకార' పాలకవర్గాల గడువు @ 14వ తేదీ

రైతులకు సాగుపరమైన సేవలనందిస్తూ వారికి క్షేత్రస్థాయిలో అండగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల గడువు ఈ నెల 14వ తేదీతో ముగియనుంది. వీటికి ఇప్పట్లో ఎన్నికల నిర్వహణ జరిగే అవకాశం కనిపించడం లేదు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల మాదిరిగానే ప్రత్యేకాధికారుల పాలన అనివార్యం కానున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం గడువు పొడిగిస్తుందా లేక ప్రత్యేకాధికారుల పాలనకే గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే సొసైటీల ప్రత్యేకాధి కారుల నియామకానికి భూపాలపల్లి జిల్లాలోని సహకారశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

- ఆరు నెలల వరకు ఎన్నికలు అనుమానమే
- పదవీకాలం పొడిగించాలని కోరుతున్న చైర్మన్లు
- రేపటితో ముగియనున్న పదవీకాలం



నవతెలంగాణ-మల్హర్‌రావు

పీఏసీఎస్ లకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 14న ఎన్నికలు నిర్వహించింది.సొసైటీ పరిధిలో పిఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పలువురు డైరెక్టర్లను సైతం ఎన్నుకున్నారు. ఈ పాలకవర్గాల గడువు ఈ నెల 14తో పూర్తవుతుంది.

సాధారణంగా సొసైటీల కాలపరిమితి ముగిసే ఆరు నెలల ముందుగానే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతుంది. గడువు వరకు పూర్తిచేసేది. అయితే ప్రస్తుతం వీటి నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. దీంతో ప్రత్యేకాధికారుల పాలన అనివార్యంగా మారింది. అయితే పలువురు అధికార పార్టీ పీఏసీఎస్ చైర్మన్లు తమ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాలకవర్గాల గడువును పొడిగిస్తుందా లేక ప్రత్యే కాధికారుల పాలనకే ఆసక్తి చూపుతుందా అనే దానిపై ఆసక్తికరంగా మారింది. కాగా జిల్లాలో 10 సొసైటీలున్నాయి.

రైతుకు వెన్నుదన్నుగా..

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సాగుపరంగా అవసరమైన ఎరువులు,విత్తనాలు, పంట రుణాలను క్షేత్రస్థాయిలో అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నాయి. పలు సొసైటీలు ధాన్యం కొనుగోళ్లను సైతం చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి.

> **ఎలాంటి ఆదేశాలు అందలేదు**
>
> ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల గడువు ఈనెల 14వ తేదీతో ముగియనుంది. అయితే ప్రత్యేకాధికారులను నియమిస్తుందా లేక పాలకవర్గాల గడువు పొడిగిస్తుందా. అనేదానిపై ఇంకా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా చర్యలు తీసుకుంటాం.
>
> -సంతోష్, తాడిచెర్ల పీఏసీఎస్ సీఈఓ

ప్రత్యేకాధికారుల నియామకాలకు కసరత్తు

ప్రత్యేక పాలనకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదు. అయితే పంచాయతీ, మండల, జిల్లా పరిషత్లకు ప్రభుత్వం ఇప్పటికే స్పెషలాఫీసర్లను నియమించిన సంగతి తెలిసిందే. సహకార సంఘాలకు సైతం అదే మాదిరిగా ప్రత్యేధికారుల పాలనకే మొగ్గు చూపే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఆయా మండలాల సహకార శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఎంపీడీవో, తహసీల్దార్ స్థాయి అధికారులను సొసైటీలకు ప్రత్యేకాధికారులుగా నియమించవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సొసైటీకి ఒక్కో ప్రత్యేకాధికారిని నియమిస్తారా లేక రెండు, మూడు సొసైటీలను కలిపి వారిని నియమిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.




పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్

నవతెలంగాణ- ములుగు

త్వరలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం, రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను వివాదాలకు తావివ్వకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండీ హమీద్, డి సూర్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు.



టీఈఈ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్(టీఈఈ-1104) యూనియన్ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. 75ఏండ్ల ప్లాటినం జూబ్లీ (1950 - 2025) పూర్తి చేసుకున్న సందర్భంగా కేటీపీపీ లో కా ర్మికులు యునియన్ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. సభాధ్యక్షులు రీజి నల్ ప్రధాన కార్యదర్శి జీఎస్ కనకరాజు, అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య హాజరై మాట్లాడారు. 75ఏండ్లుగా కార్మికుల పక్షాన పోరాడే యూనియన్ తమదేనని అన్నారు. కేటీపీపీ కార్మికులు, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జెన్కో ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్, జెన్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్తీశ్వర్, జన్కో అసిస్టెంట్ సెక్రటరీ అల్లం సంపత్ కుమార్, అడిషనల్ సెక్రటరీ దొడ్డ అనంత రామయ్య రీజినల్ ఉపాధ్యక్షులు పాతూరి తిరుపతి, జెలెందర్, అసిస్టెంట్ సెక్రటరీ రవీంద్ర చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాలను డీసీఎస్ఓ ఆకస్మిక తనిఖీ

- ఆహార భద్రత కార్డు సవరణకు అవకాశం
- ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్



నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల నమోదు ప్రక్రియలో భాగంగా ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని పలు మీసేవా కేంద్రాలలో రేషన్ కార్డుల దరఖాస్తు నమోదు ప్రక్రియను జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేన్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిప్యూటీ తహసీల్ధార్ నితీష్, డిస్ట్రిక్ట్ మేనేజర్ మీసేవ విజయ్ బుధవారం తనిఖీ చేశారు. ఆహార భద్రత కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుని నమోదుకు, తొలగించడానికి, కుటుంబ సభ్యుని పేరు, వయస్సు, చిరునామా, ఆధార్ నెంబర్ సవరణ చేసుకునేందుకు మీ సేవాలో అవకాశం ఉదని అన్నారు. ఆహార భద్రత కార్డు దరఖాస్తు సర్వీస్ గురించి మీసేవ కేంద్ర నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు, తప్పులు లేకుండా అప్లికేషన్ నమోదు చేయాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ ద్వారా దంఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్క మీసేవ సెంటర్లో సిటిజన్ చార్టర్, మీసేవ ఫ్లెక్సీస్, ఇంటర్నెట్, స్టేషనరీ తప్పకుండా ఉండాలన్నారు. నిర్ణయించిన రుసుము కంటే ఎక్కువ తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా మీసేవ రశీదు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనధికారిక లోకేషన్లలో మీసేవ లాగిన్ ఉపయోగించి లేబర్ కార్డు దరఖాస్తు చేస్తే ఆ మీసేవా కేంద్రాన్ని, లాగిన్ ఐడిని డీఆక్టివేషన్ చేస్తామని హెచ్చరించారు.

వయోజనులు విద్యా ప్రాముఖ్యత గుర్తించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్



నవతెలంగాణ-గోవిందరావుపేట

వయోజనులు విద్య ప్రాముఖ్యతను గుర్తించి నేర్చుకునేందుకు ప్రయత్నించాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా సుందరయ్యనగర్‌లో వయోజనులకు సాయంత్రం చదువు నేర్పే కార్యక్రమాన్ని మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రారంభించారు. గొంది రాజేష్ హాజరై వయోజనులకు చదువుపై అవగాహన కల్పించారు. చదువు నేర్చుకోవడానికి వయసుతో నిమిత్తం లేదని, నేర్చుకోవాలన్న ఆసక్తి శ్రద్ధ ఉంటే చాలన్నారు. ప్రయాణ సమయంలో, బ్యాంకులలో వడ్డీ రుణాలు తీసుకున్న సమయాలలో మోసపోతున్న తీరులను వివరించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ చదువు నేర్చుకోవడం వల్ల సంతకం చేయడం, వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో వచ్చిన డబ్బులను పంచు కునే విధానం తదితర అంశాలను వివరించారు. ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని



నవతెలంగాణ-మంగపేట

వార్షిక పరీక్షలను సమర్థవంతంగా రాసేలా చదువులో జ్ఞానంలో విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలతో పాటు కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపాడు. పరీక్షలు అంటే విద్యార్థుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టి తగు సలహాలు సూచనలు చేసి పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నాడు. కేజీబీవీ విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పరిసరా లను కలియతిరిగి పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ పాటిస్తూ పౌ ష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వి ద్యాశాఖ అధికారి పి మేనక, ఉపాధ్యాయులు ఉన్నారు.

కదిలిన రెవెన్యూ అధికారులు

- సోమన్న బకాయిదారులకు నోటీసులు
- 'నవతెలంగాణ' కథనానికి స్పదన



నవతెలంగాణ-పాలకుర్తి

సోమన్న ఆలయ బకాయిదారులకు రెవెన్యూ అధికారులు ఎట్టకేలకు నోటీసులను అందజేశారు. ఈనెల 10న 'కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్' శీర్షికతో 'నవతెలంగాణ'లో ప్రచురితమైన కథనాన్ని స్పందించిన రెవెన్యూ అధికారులు బుధవారం ఆలయ బకాయిదారులకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి 21 మంది రూ.54లక్షలు బకాయిలు ఉన్నారని తెలిపారు. తొమ్మిది మందికి నోటీసులు అందించామని, మరో 9మందికి నోటీసులను పోస్టు ద్వారా వారి ఇంటి అడ్రస్సులకు రిజిస్టర్ పోస్టుచేశామని, ముగ్గురు బకాయిదారుల ఇండ్లకు తాళాలు వేసి ఉన్నాయని తెలిపారు. వారంరోజుల్లో బకాయిదారులు బకాయిలను చెల్లించాలని తెలిపారు. నోటీసులు తీసుకున్న బకాయిదారులు తమ బకాయిలను చెల్లించకుంటే ఆర్ఆర్‌చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు.

ఆత్మవిశ్వాసం విజయానికి తొలిమెట్టు



నవతెలంగాణ-జనగామ

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం ధృఢంగా ఉంటే విజయం వారి స్వంతం అవుతుందని ప్రముఖ మోటివేటర్ ఉపన్యాసకులు లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ అన్నపరెడ్డి కోటరెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 9, 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ అధ్యక్షుడు లయన్ వై. సంజీవరెడ్డి అధ్యక్షతన సాయిరాం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ పాఠశాలల నుంచి వెయ్యిమంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ వారికి ఉపయుక్తంగా ఉండే అనేక విషయాలు ఆసక్తికరంగా కోటిరెడ్డి బోధించారు. ఎవరైనా తమకోరిక మేరకు లక్ష్య నిర్దేశం చేసుకొని తదనుగుణంగా శ్రమిస్తే ఫలితం సుసాధ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమం మూల సూత్రధారి పూర్వజిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం విద్యార్థులకు అవసర సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు అంగీకారం తెలిపిన క్లబ్‌ల సారథులును అభినందించారు.

ఈ కార్యక్రమంలో రీజి యన్ చైర్మన్‌లు కలువల భాస్కర్‌రెడ్డి, లయన్ డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, చందుప ట్ల రవీందర్ రెడ్డి, జోన్ ఛైర్మన్‌లు శ్రీభాష్యం రఘు, పజ్జూరి జయహరి, జిల్లా అద నపు కార్యదర్శులు క్రిష్ణ జీవన్ బజాజ్, శ్రీ రాం శ్రీనివాస్, మిలీనియం అధ్యక్షుడు నర్సయ్య సూర్యక్లబ్ అధ్యక్షుడు నల్లయాదగిరి, ఆబాద్ అధ్యక్షుడు పి.నాగేశ్వర రా వు, బిబాయ్స్ అధ్యక్షుడు డి.శివశంకర్ రావు, కింగ్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి.రం జిత్ కుమార్, శ్రీ సాయి అధ్యక్షుడు జి.రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చంద్రగిరి ప్రసాద్, అల్లాడి ప్రభాకర్ రావు, సి.ఉపేందర్‌రెడ్డి, ఇ.ప్రభాకర్‌రెడ్డి, టి.వెంకటనా రాయణ, టి.కృష్ణారెడ్డి, కె.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా అందె శ్రీవర్ణ



నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ పార్టీ మహిళా మండలాధ్యక్షురాలుగా కొడకండ్ల మండల మండల కేంద్రానికి చెందిన అందెశ్రీవర్ణను నియమిస్తూ గాంధీ భవనంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షురాలిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్చార్జి ఝాన్సీరెడ్డి, మండల నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

దాడి చేసిన వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-లింగాలఘనపురం

చిట్టి డబ్బుల విషయంలో మధ్యవర్తి చేసినందుకు కైరిక ఆంజనేయులు చంపాలని ఉద్దేశంతో ప్లాన్ చేసి పథకం ప్రకారం దాడి చేసిన కైరిక భాస్కర్ , కైరిక నాగన్న లపై బుధవారం జనగాం అసిస్టెంట్ సెషన్ జడ్జి సుచరిత న్యాయమూర్తి మూడు సంవత్సరాల జైలు శిక్ష, ఐదువేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో దేవరుప్పుల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కైరిక అంజనేయులు హత్య చేసేందుకు పథకం తో మండలం లోని కుందారం గ్రామ సమీపంలో దాడి కైరిక భాస్కర్, నాగన్న లు పాల్పడ్డారు.

సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా హమ్యానాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 15న జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయంతి వేడుకల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా రాయపర్తి మండలానికి చెందిన జాటోతు హమ్యానాయక్‌ను నియమించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో ఉత్సవకమిటీని నియమించారు. గౌరవ అధ్యక్షులుగా కొడకండ్ల మండలానికి చెందిన ధరావత్ సురేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి మండలానికి చెందిన లావుడియా భాస్కర్‌నాయక్,ప్రధాన కార్యదర్శిగా కొడకండ్ల మండలానికి చెందిన ధరావత్ రాజేష్ నాయక్, సలహాదారులుగా గుగులోతు రాంసింగ్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా లకావత్ రవికుమార్, గుగులోతు కిషన్ నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, భూక్యా సజ్జన్ నాయక్, గుగులోతు శ్రీనివాస్, జాటోత్ రవి, సీతారాం నాయక్, గూగులోతు యాకు, బాధవత్ సురేష్, బానోత్ రమేష్, గుగులోత్ కిషన్ నాయక్, బోడా మహేందర్, భూక్యా దేవేందర్, హలవత్ దశ్రు ,భూక్యామల్లేష్, గుగులోత్ అశోక్, బానోత్ వీరన్న, బానోత్ రవీందర్, గుగులోతు తరుణ్‌లను కమిటీ సభ్యులుగా నియమించామని ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దుబ్బ తండ ఎస్సి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య యాకు నాయక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని, పార్టీ మండల నాయకులతో చర్చించిన తర్వాతే పార్టీలోకి ఆహ్వానిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విసుగు చెందిన నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రైతు భరోసా పేరుతో ప్రజలను మరో మారు మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం గులాబీమయం అవుతుందని జోష్యం చెప్పారు.

పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేశానని, నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ కు బ్రహ్మరథం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్ లో చేరిన భూక్య యాదగిరి, భూక్య భాస్కర్, భూక్య బాలు, భూక్య రవి, బానోతు వెంకటిలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మండల సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, నాయకులు భూక్య కిషన్, గుగులోతు రాములు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించాలి : ఏసీపీ నర్సయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

నేరాలను నివారించడంతో పాటు అపరిచితులను గుర్తించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల వద్ద రాత్రి పూట సెక్యూరిటీ గార్డులను నియమించాలని వర్ధన్నపేట ఏసీపీనర్సయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల సిఐ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరప్పుల మండలాలకు చెందిన ఎస్‌బిఐ, డిసిసిబి, పిఎన్బి, టిజిబి, డబ్ల్యుడిసిసిబి, యూనియన్ బ్యాంకు, శ్రీరామ్ ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు బ్యాంకుల్లో చొరబడి లూటీ చేస్తున్నారన్నారు. దీంతో ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వాటిల్లుతుందన్నారు. బ్యాంకుల వద్ద గస్తీ నిర్వహించేందుకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడంతో పాటు సెక్యూరిటీ అలారంను ప్రతి బ్యాంకులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో వద్దకు అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సెక్యూరిటీ అలారం అప్రమత్తం చేస్తుందని అన్నారు. బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు పవన్ కుమార్, లింగారెడ్డి, యాకోబ్ హుస్సేన్, రాజు, సజన్ కుమార్, ట్రైన్ ఎస్సై జిల్లా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

- ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక
- వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



నవతెలంగాణ-పాలకుర్తి

ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని తొర్రూరు(జె)లో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కళ్యాణ వేడుకలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాల దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టిపెడతానని హామీ ఇచ్చారు. ఆలయానికి విశాలవంతమైన ప్రదేశం ఉందని, ఆలయ అభివృద్ధి పట్ల గత పాలకులు నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకల సందర్భంగా గ్రామంలో కొమరవెల్లి మల్లన్న ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్నాన్ని దర్శించుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. 2026 వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకల సందర్భంగా ఆలయాన్ని అభివద్ధి చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోనె మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు బాలరాజు, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, నాయకులు చిలువేరు సంపత్, మధు, ప్రభాకర్, భాస్కర్, పర్వతాలు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. తొర్రూరులో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మడిపెళ్లి వేణు, తాజా మాజీ ఎంపీటీసీ మడిపల్లి కౌసల్య కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

24 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలెక్టరేట్ లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఘటనలో ఎలాంటి సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు తేలడంతో మొత్తం 24 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కలెక్టరేట్ లో సిబ్బంది ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ నెల 7న కలెక్టర్ వివిధ శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మొత్తం 30 మంది ఉద్యోగులు విధులకు గైర్హాజరైనట్లు కలెక్టర్ గుర్తించి షోకాజ్ నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. ఆరుగురు ఉద్యోగులు మాత్రం విధులకు హాజరైనప్పటికీ కలెక్టర్ తనిఖీల సమయంలో తమ తమ సీట్లలోలేని విషయం రుజువుచేసినందున వారికి నోటీసుల నుండి మినహాయింపు ఇచ్చి 24 మందికి జారీచేశారు. ఇందులో సరైన కారణం లేకుండా విధులకు ఎగనామం పెట్టినవారి సంఖ్య సహకారశాఖలో ఎక్కువగాఉంది.ఆ తర్వాత విద్యాశాఖ వంతు. సహకార శాఖలోని 9 మంది ఉద్యోగులు కలెక్టర్ తనిఖీ సమయంలో డుమ్మా కొట్టినట్టు తేలింది. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 7గురు ఉద్యోగులు ఇదే దారిలో వెళ్లినట్లు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో బయట పడింది.

జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ముగ్గురు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇరువురు ఉద్యోగులు విధులకు ఎగనామం పెట్టారు. మైనార్టీ సంక్షేమశాఖలో ఒకరు, ఎస్సీకార్పొరేషన్‌లో ఒకరు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కార్యాలయంలో ఒకరు సరైనకారణం లేకుండా విధులకు డుమ్మాకొట్టారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, సరైన కారణాలు లేకుండా విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగుల వివరాలను జిల్లా అధికారులు వెల్లడించారు. జనగామలో ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగులకు నోటీసులు జారీ కావడంతో కలెక్టరేట్ ఒక్కసారి ఉలిక్కిపడింది.

మహిళా సంఘాల్లో అవినీతి జలగలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రేయనక-పగలనక, ఎండనక-వాననక కాయకష్టం చేసి రక్తాన్ని ఖర్చు చేసి చెమట రూపంలో పొందిన డబ్బులను రూపాయి రూపాయి పోగేసి పొదుపు చేసుకుంటే లీడర్లరూపంలో అవినీతి జలగలు ఎత్తుకెళ్లి పోతున్నాయి. కాపలా ఉంటూ పర్యవేక్షణ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు బాధ్యతల నుండి చేతులెత్తేశారు. గ్రామాల్లో మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థికంగా ఒకరికొకరు సహాయ సహకారాలు ఇచ్చిపుచ్చుకునేందుకు స్వయం సహాయక సంఘాలు ఏర్పడి మనుగడ సాగిస్తున్నాయి. జిల్లాలో 12మండలాల్లో 466 వీఓలు, 12,240 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఈ ఎస్‌హెచ్‌జీల్లో 1,28,115 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. గ్రామాల్లో చాలామంది మహిళలకు డ్వాక్రా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు సహాయపడ్డ సంఘటనలు ఉన్నాయి.

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పర్యవేక్షణలో జిల్లా గ్రామైక్య సంఘాలు, మండల సమైక్య సంఘాలు, గ్రామాల్లో గ్రామైక్య సంఘాలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తుంటాయి. అందుకు ప్రత్యేకంగా ఇందిర క్రాంతి పథం అనే ప్రత్యేక విభాగం కూడా పనిచేస్తుంది. మహిళలు నెల నెల తమకు వీలైనంత చిన్న మొత్తంలో పొదుపు చేసుకుంటే, ప్రభుత్వం అంతేమొత్తంలో రుణాల రూపంలో అందిస్తుంది. గ్రామైక్య సంఘాల్లో గ్రూప్‌కు ఒకరిద్దరు లీడర్లు, సిఏలు, అకౌంటెంట్లు, ఏటీఎం నిర్వాహకులు రక్తం పీల్చే జలగల్లా తయారయ్యారు. మహిళలకు అందాల్సిన రుణాలను, మహిళలు పొదుపు చేసుకున్న డబ్బులను గోల్మాల్ చేస్తూ నొక్కేస్తున్నారు.

జిల్లాలో చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్యతో పాటు మొన్న జనగామ మండలం వెంకిర్యాలలో, నిన్న లింగాలగణపురం మండలం వడిచర్ల ఇలా చాలా గ్రామాల్లో మహిళల గ్రూపుల్లో జరిగిన అవినీతి బట్టబయలైంది. ఇంకా చాలా గ్రామాల్లో నిధుల గోల్మాల్ విషయము నివురు గప్పిన నిప్పులా ఉంది. ఆడిట్ జరిగిన గ్రామాల్లో అవినీతి జరిగినట్టు తెలిసిపోతుంది. ఆడిట్ జరగని గ్రామాల్లో పరిస్థితి ఊహకు అందడం లేదు. ఒక్కో గ్రామంలో స్థాయిని బట్టి మహిళా సంఘాలు ఉంటాయి. మహిళల సంఘాల్లో నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సంఘాల పనితీరును చక్కదిద్ది దిద్దాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో పర్యవేక్షణ అటకెక్కిందని చెప్పాలి. ఇక్కడే అధికారుల చిత్తశుద్ధిని శంకించాల్సివస్తుంది. బయటపడ్డ అవినీతి సంఘటనలు మచ్చుకు కొన్ని. చాకలి ఐలమ్మ మహిళా జిల్లా సమాఖ్యలో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు ఆదర్శంగా ఉండాల్సిన జిల్లా మహిళా సమాఖ్యలోనే భారీ అవినీతి జరిగింది. ఇద్దరు డీఆర్డిఏ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. జిల్లా సమాఖ్యలో ఉన్న నిధులను నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేశారు. రూ.2.35 కోట్లతో వెంకిర్యాల గ్రామంలో 4 ఎకరాల భూమిని కొనుగోలు చేసిన సంఘటన వెలుగులోకి రాగా స్పందించిన కలెక్టర్ ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో పాటు బాధ్యులైన 35 మందిపై క్రిమినల్ కేసు నమోదు చేయించారు. అంతకుముందు జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో గ్రామైక్య సంఘంలో కూడా భారీ అవినీతి జరిగింది. దాదాపు 70 లక్షలకు పైగా అక్కడికి లీడర్లు పక్కదారి పట్టించారు. గ్రామ మహిళలు నిలదీయడంతో బాధ్యులు అప్పటికప్పుడు తప్పు ఒప్పుకొని నిధులను తిరిగి ఇచ్చేందుకు ఒప్పుకున్నారు.

జనగామ మండలంలో చాలా గ్రామాల్లో 5 లక్షల నుండి 10 లక్షల వరకు నిధుల గోల్మాల్ జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. లింగాలగణపురం మండలం వడిచర్ల గ్రామంలో 59 స్వయం సహాయక సంఘాలు ఉండగా 35 నుంచి 40 సంఘాలలో మహిళల పొదుపు నిధులు పక్కదారి పట్టినట్లు నెల రోజులుగా



సాగిన ఆడిట్లో బట్టబయలు అయింది. దాదాపు 50 లక్షల వరకు గోల్మాల్ జరిగినట్టు తేలడంతో జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు. తప్పును సరిదిద్దే ప్రయత్నంలో పడ్డారు. వడిచర్ల గ్రామ మహిళల సంఘాల రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 15 లోపు నొక్కేసిన డబ్బులను తిరిగి చెల్లించనట్లయితే ఆర్ ఆర్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామైక్య సంఘాలు ఆడిట్ చేయాలని జిల్లా అధికారులను మహిళలు కోరుతున్నారు.

చర్యలు చేపట్టాం : డీపీఎం వరలక్ష్మి

మహిళా సంఘాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. చాకలి ఐలమ్మ జిల్లా సమైక్య సంఘంలో నిబంధనలకు విరుద్ధంగా నిధులు పక్కదారి పట్టిన విషయంలో కలెక్టర్ ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. బాధ్యులైన మరో 35 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. కొంత డబ్బులు కూడా రికవరీ చేశాం. వడిచర్ల విషయంలో డబ్బుల రికవరికి ఆదేశించారు. ఈనెల 15 లోపు డబ్బులు తిరిగి చెల్లించని పక్షంలో బాధ్యులపై ఆర్ఆర్ యాక్టివ్ ప్రకారం చర్యలు తీసుకోబోతున్నాం. ఆరోపణలు వస్తున్న గ్రామైక్య సంఘాల్లో ఆడిట్ చేయించేందుకు చర్యలు చేపట్టాం.

అక్రమాలు అరికట్టకపోతే ఉద్యమిస్తాం : బూడిద గోపి గౌడ్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు



జనగామ జిల్లాలో మహిళా పొదుపు సంఘాల్లో అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా మహిళా సమాఖ్యలోనే 2 కోట్ల 35 లక్షల కుంభకోణం జరిగినప్పుడు సీపీఎం ఉద్యమించడంతోనే కలెక్టర్ చర్యలు చేపట్టారు. ఇంకా చాలా గ్రామాల్లో మహిళల పొదుపు నిధులు కొంతమంది నొక్కిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో సిపిఎం పక్షాన మహిళలను కూడగొట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం.

అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయంనందు బుధవారం మాఘశుద్ధ పౌర్ణమి రోజు ఎల్లమ్మ పండుగ సందర్భంగా అమ్మ వారికి పంచామతాలతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, సహస్ర కుంకుమార్చన, మహనివేదన,మంత్రపుష్పం తీర్థ ప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ విక్రాంత్ వినాయక్ జోషి,నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ పాల్గొన్నారని ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-బచ్చన్నపేట

నేడు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లుగా ఎంపిడీవోకృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలోని గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధులను గురువారం 3.30 గంటలకు కార్యాలయానికి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

నేర నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

నేరాల నివారణకు గ్రా మాల్లో సీసీ కెమెరాలు ఏర్పా టు చేసుకోవాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రడ్డి గ్రా మస్తులకు సూచించారు. బుధ వారం మండలంలోని రాఘ వాపురం గ్రామాన్ని సందర్శించి సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి-ఘన్‌పూర్ ప్రధాన రహదారి నుండి రాఘవపరం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం 10 గ్రామాలకు అనుసంధానంగా ఉంటుందని తెలిపారు. ప్ర ధాన రహదారి తో పాటు గ్రామంలో గల దుర్గమ్మ ఆలయం వద్ద గ్రామచివరన, గ్రామంలో సీసీ కెమెరాలను దాతల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డుమార్గంలో ప్రమాదాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, నేరస్తులను చాకచక్యంగా పట్టుకోవచ్చని తెలిపారు.

సీసీ కెమెరాలఏర్పాటుకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించవచ్చు అని తెలిపారు. సీసీ కెమెరాలు గ్రామాలకు కాపలాదారునిల ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ సందీప్, కానిస్టేబుల్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

కాలువల్లో తుంగ తొలగింపు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతా ప్‌రెడ్డి ఆదేశాలతో ఆ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పలు గ్రామాల్లో పరిధిలో ఉన్న దేవాదుల కాలువల్లో ఉన్న తుంగగడ్డిని తొలగించారు. దీంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అంతే అవకాశం ఏర్పడింది. బుధవారం జనగామ మండలంలోని అడివికేశ్వాపూర్, వెంకిర్యాల గ్రామాలలో ఉన్న కెనాల్ కాల్వలో ఉన్న తుంగను హిటాచి ద్వారా తొలగించి శుభ్రం చేసి రైతులకు సాగు నీరు అందేవిధంగా ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మెరుగు బాలరాజుగౌడ్, శివరాత్రి కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు బానోతు బన్సీ నాయక్, నామాల శ్రీనివాస్, నర్సింగరావు, శీలం కొండల్ రెడ్డి, నాయకులు సాధంమధు, నిఖిల్,బీరయ్య, తులసి రామ్,రాజు,రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలి

పాలకుర్తి ఎంపీడీవో రాములు



నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలు ఆర్థిక లావాదేవీలతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక దష్టి పెట్టాలని ఎంపీడీవో ఏ రాములు మహిళలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఐకెపి భవన్ లో ఏపీఎం పిట్టల నరేందర్ ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొడకండ్ల ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి, వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి తో కలిసి రాములు మాట్లాడుతూ మహిళలు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కల్తీ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవు తాయి అన్నారు. ఆరోగ్య సూత్రాలను గ్రామస్థాయిలోనే డ్వాక్రా మహిళలకు వివరించాలని తెలిపారు. ప్రతి నెల ఆర్థిక లావాదేవీలతో పాటు ఆరోగ్యం పట్ల రెండు సార్లు సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ప్రపంచ ఆరోగ్య సూచికలో భారతదేశం 126వ స్థానంలో ఉందని తెలిపారు. ఆ స్థానం నుండి భారతదేశాన్ని ముందుకు తీసుకు రావడంలో ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో శిబిరాన్ని ఏర్పాటు చేశామని వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం అందుతుందని సిడిపిఓ సత్యవతి తెలిపారు. మండలంలో 60 వివో ఏలు ఉన్నాయని, ఒక్కో వివో ఏ నుండి ముగ్గురు సభ్యులు మొత్తం 180 మంది సభ్యులు ఉన్నారని 60 మందికి ఒకరోజు మూడు రోజులపాటు మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నామని ఏపిఎం పిట్టల నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

రేపటితో ముగియనున్న పీఏసీఎస్‌ల పదవీకాలం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలో ఉన్న14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం ఈనెల 14తో ముగుస్తుంది. 5 సంవత్సరాల పదవి కాలపరిమితి కోసం 14 పిఎసిఎస్ డైరెక్టర్ల చైర్మన్ల ఎన్నిక 15 ఫిబ్రవరి 2020న జరిగింది. నర్మెట్ట, జఫరగడ్, లింగాలఘనపురం, దేవరుప్పుల, జనగామ, కంచనపల్లి, చిటకోడూర్, బచ్చన్నపేట, కళ్లెం, తొర్రూర్, స్టేషన్‌ఘన్‌పూర్, నిడిగొండ, పాలకుర్తి, కొడకండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 1,03,630 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. వీరంతా ఆ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కాటేసిన కరెంట్ కంచె..
విద్యుదాఘాతంతో గీతా కార్మికుడు మృతి

నవతెలంగాణ-పెద్దవంగర

కల్లు గీయడం కోసం వెళ్లిన ఓ గీతా కార్మికుడిని విద్యుత్ కంచె కాటేసింది. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన అనపురం వెంకన్న (48) విద్యుదాఘాతానికి గురై బుధవారం మృత్యువాత పడ్డారు. ఎస్సై క్రాంతి కిరణ్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వెంకన్న గ్రామంలో తనకున్న కొద్దిపాటి పొలం సాగు చేసుకుంటూ, గీతా వత్తిని కొనసాగిస్తూ, భార్య అనసూర్య, ఇద్దరు కూతుళ్ళు, కుమారుడితో కలిసి జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే కల్లు గీయడం కోసం చెట్టు వద్దకు వెళ్లాడు. అక్కడ ఓ రైతు తన మొక్కజొన్న చేను చుట్టూ కోతుల నుంచి రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చారు. అటుగా వెళ్తున్న క్రమంలో వెంకన్న కు విద్యుత్ తీగలు తగులుకుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన 'వసిస్ట్'

నవతెలంగాణ-మహబూబాబాద్

జేఈఈ మెయిన్స్ 2025ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మగాని మధు-కృష్ణవేణి పెద్ద కుమారుడు ఉమ్మగాని వశిస్ట్‌గౌడ్ 98.14శాతంతో అత్యున్నత ప్రతిభ కనపరిచాడు. జేఈఈ మెయిన్స్‌లో మంచిర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటిసారి మానుకోటలో జేఈఈ ర్యాంకు సాధించిన వశిష్టకు మార్గదర్శి బీఈడీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్‌కుమార్, మహబూబాబాద్ జిల్లా టీమేడబ్ల్యుజే(ఐజేయు) అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, తోటి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



జేఈఈ మెయిన్స్‌కు 'శివకుమార్'

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన రాయిపెల్లి యాకయ్య-విజయమ్మ దంపతుల కుమారుడు శివకుమార్ ఇటీవల దేశవ్యాప్తంగా ఎన్‌టిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో వెలువడిన ఫలితాలలో 99.17పర్సంటేజ్ సాధించి జేఈఈ మెయిన్స్‌కి సెలక్ట్ అయినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షను 12 లక్షల 48 వేల మంది విద్యార్థులు రాయగా అందులో శివకుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చి 99.17పర్సంటేజ్ సాధించిన శివకుమార్ గ్రామస్తులు స్నేహితులు అభినందించారు.



నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు

నవతెలంగాణ-తొర్రూరు

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ దేవిలాల్‌ల ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్థాయి క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించ నున్నట్లు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ తెలిపారు. ఈ క్రీడలు ఈ నెల 15,16తేదీల్లో నిర్వహించబడునున్నట్లు తెలిపారు. కావున క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయగలని కోరారు. ఈ జిల్లాస్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పించి సర్టిఫికెట్స్, మెడల్స్, మెమెంటోస్ ప్రధానోత్సవం జరుగుతుందని వారు అన్నారు.

'మైరాడ' ఆధ్వర్యంలో అవగాహన

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై మండలంలోని చర్లపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సూరం ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ పర్యా వరణ పరిరక్షనపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి బహుమతులు అందజేశారు. క్విజ్ కార్యక్రమాన్ని కవిత నిర్వాహించగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, మల్లయ్య, శ్రీనివాస్, పద్మావతి, రాధాబాయ్, సంస్థ ప్రతినిధులు హరీష్, బ్లాక్ కోఆర్డినేటర్ రమేష్, ధర్గయ్య పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలి
పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



రాబోయే వేసవికాలంలో తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి అధికారులను ఆదేశిం చారు. నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పట్టణంలోని మంచినీటి బావి, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావులను సంద ర్శించి తాగునీటి వన రుల స్థితిని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురి కాకూడదనే లక్ష్యంతో ముందుగా చర్యలు తీసుకుంటున్నామని నీటి వనరుల సంరక్షణ మెరుగైన నిర్వహణ సరైన సరాపర కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని నీటి సరాఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని, వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నీటి నిల్వ తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యకమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, కిషన్‌యాదవ్, మహమ్మద్ జలీల్, అలువాల సోమయ్య, ముద్దసాని సురేష్, వెంకన్నయాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఆహ్వాన పత్రం

నవతెలంగాణ-గూడూరు



ఎన్ టీవీఎస్, టీబిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఈ నెల 14న నిర్వహించ బోవు బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవా లాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సా హాలకు రావాలని తహసీల్దార్ శ్వేత, డిప్యూటీ తహ సీల్దార్ కోమలకు ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజన లంబాడీ తండాలను చైతన్య పరచడంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ కృషి మహెూన్నతమైనదని. వారి అధ్యాత్మిక జీవన విధానం ఆచార కట్టుబాట్లు, భిన్నమైన పద్ధతులాలో ఉండేవని కొనియాడారు. బంజారాల అచర కట్టుబాట్లను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సెలువు దీనంగా ప్రకటించి ప్రతి గ్రామపంచాయతీలలో అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘాల నాయకులు బానోత్ భాస్కర్ నాయక్, గుగులోత్ రాజేందర్, తరుణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సభ వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు

నవతెలంగాణ కేసముద్రం రూరల్

మున్నూరుకాపు జనాభాను తగ్గించి చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసన తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు ఆత్మ గౌరవ మహాధర్నా, సీఎం ఇల్లు ముట్టడి పిలుపు నేపథ్యంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చందాగోపి, కేసముద్రం మున్నూరుకాపు సంక్షేమ సంఘం కోశాధికారి సింగంశెట్టి యాకాంతం, నాయకులు ముత్యాల శివ కుమార, పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, కమటం పెద్ద స్వామి లక్కాకుల సత్యనారాయణ, తోట నాగయ్య, పిన్ని రాములను కేసముద్రం పోలీస్ ముందస్తుగా అరెస్టు చేసారు.

మహదేవ్ స్వీట్ హౌస్ ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మున్సిపాలిటీలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో మహదేవ్ స్వీట్ హౌస్, టిఫిన్ సెంటర్‌ను బుధవారం కేసముద్రం మండల మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన రుచికరమైన స్వీట్ లను అందించాలన్నారు. ఉప్పరపల్లి రోడ్‌లో ఏర్పాటు చేసిన ఈ స్వీట్ హౌస్‌ను మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్యగౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వీరునాయక్, వేంకటేశ్వర్లు, మహేశ్వరచారి, గోపీనాథ్, నవాజ్ కిరణ్, తారాసింగ్ పాల్గొన్నారు.

రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

ప్రతిపక్షాల దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు
-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో ఇటీవల సాగునీటి కొరత సమస్య ఉండడంతో ఉన్నత అధికారులతో మాట్లాడి బయన్న వాగు రిజర్వాయర్ నుండి పాలేరు వాగుకు నీటి విడుదల చేయించారు. బుధవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కర్కాల చెక్‌డ్యామ్ పరిశీలించి పసుపు కుంకుమ పూలు చల్లి పూజలు నిర్వహించారు. వెలికట్ట శివారు పెద్ద మంగ్య తండా పరిధిలోని ఎస్సారెస్పీ కాలువ మధ్యలో పెద్దబండ ఉండటంతో సాగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడడం వల్ల రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సొంత ఖర్చుతో బండలు తొలగించి పూడికతీత పనులు చేయించి రైతులకు సాగునీరు అందేలా పనులు చేపట్టారు. పనులు పూర్తి కావడంతో రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సాగునీటి సమస్య రాకుండా అధికారులతో మాట్లాడి బయన్న రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయిస్తే బీఆర్ఎస్ నాయకులు తాము సాగునీరు అందించామని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మతిభ్రమించి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని ఉమ్మడి వెలికట్ట శివారు పెద్ద మంగ్య తండా గ్రామ శివారు చిన్న మంగ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవినాయక్ ఇటీవల ప్రమాదవశత్తు జారి పడడంతో గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బుధవారం రవి నాయక్ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు : ఎర్రబెల్లి

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

నవతెలంగాణ పెద్దవంగర



తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక గాలి వీస్తుందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో బుధవారం బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత వాగ్దానాలు చేసి, అధికారం చేజిక్కించుకుందన్నారు. ఏడాది గడిచిన కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేటికీ అబద్ధాలు ప్రచారం చేస్తూ, కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ఎటు వెళ్లాయని ప్రశ్నించారు. ఏవేవో పథకాల పేరు చెప్పి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు మనదేనని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహా రెడ్డి, అనపురం రవి గౌడ్, బిక్షపతి, కష్టమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

కార్యకర్తలే పట్టుకొమ్మలని, ఆపదలో వారికి అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన నంద్యాల మధుసూదన్‌రెడ్డి (52) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి, మధుసూదన్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామ చంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షు రాలు నిమ్మల విజయ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, బిక్షపతి ఉన్నారు.

మానుకోట జిల్లాకు సేవాలాల్ పేరు పెట్టాలి

కిసాన్ సంస్థ సీఈవో వివేక్

నవతెలంగాణ-మహబూబాబాద్



గిరిజనులకు పెట్టని కోటయైన మహబూబాబాద్ జిల్లాకు సంతు శ్రీసేవాలాల్ పేరు పెట్టేందుకు గిరిజన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీ కృషి చేయాలని కిసాన్ పరివార సంస్థ సీఈవో వివేక్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూ బాబాద్ జిల్లాలో పర్యటించిన వివేక్ అనంతారం గ్రామంలో ఉన్న సంతు శ్రీ సేవాలాల్ మందిరాన్ని సందర్శించారు. ఈ నెల 15సేవాలాల్ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. అనాదిగా గిరిజనులు అధికంగా ఉన్న మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం గ్రామంలో ఉన్న సేవాలాల్ మందిరం దయనీయ పరిస్థితిలో ఉందని కనీసం అక్కడ సేవాలాల్ ఫోటో కూడా లేదన్నారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి నాటికి భవనాన్ని పునర్ నిర్మిస్తామని అన్నారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులకు 450మందికి ప్రమాద ఆరోగ్య బీమా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో అన్యాక్రాంతమైన 107సర్వేనెంబర్ భూములపై కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తానని అన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు. తనకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే మహబూబాబాద్ జిల్లాలోని ఇతర అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై న్యాయపోరాటం చేస్తానని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ సిద్ధం కావాలి

-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్‌నాయక్

నవతెలంగాణ-మరిపెడ



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ సిద్ధం కావాలని యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్ని కలు ఎప్పుడొచ్చిన యూత్ కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తివంచన లేకుండా కష్టి చేసి సత్తా చూపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ సైనికుల్లా శక్తివంచన లేకుండా కష్టి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని ఆయన కోరారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రం లోని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండ లంలోని వడ్డెకొత్తపల్లి శివారు బయ్యన్న వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. నీటి ప్రవాహాన్ని పరిశీలించి, గంగమ్మ తల్లికి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌తో కలిసి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. యాసంగి సీజన్‌లో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందిస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, మండల నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు గౌడ్, ముత్తినేని శ్రీనివాస్, బండారి వెంకన్న, తోటకూరి శ్రీనివాస్, దంతాలపల్లి ఉపేందర్, బానోత్ వెంకన్న, భాను సీతారాం నాయక్, జాటోత్ వెంకన్న, బొమ్మరబోయిన రాజు, సాకి కరుణాకర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

శాంతికుమార్, సాయికుమార్‌లకు..
గిరిజన సంఘంతో సంబంధం లేదు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకు చెందిన శాంతికుమార్, సాయికుమార్‌లకు గిరిజన సంఘంతో ఎలాంటి సంబంధం లేదని మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బానోత వెంకన్న, భూక్య హరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శివర్గంలోగాని, జిల్లా కమిటీలో గాని చర్చించకుండా ఒక పార్టీ జిల్లా కార్యదర్శి పై బహిరంగంగా ఆరోపణలు చేస్తూ ఇతర నాయకులతో కలిసి మహబూబాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో పాల్గొనడాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా పరిగణించిందన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను కమిటీలో చర్చించకుండా బహిరంగంగా మాట్లాడటం సంఘం ఆశయాలు, లక్ష్యాలకు భిన్నమైనదన్నారు. సంఘం క్రమశిక్షణా నియమాలకు విరుద్ధంగా, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిపై గాని ఇతర వ్యక్తులు, పార్టీలపై భిన్నమైన అభిప్రాయాలు ఉంటే సంఘం జిల్లా కమిటీలో చర్చించాలన్నారు.

నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు
యూత్ అధ్యక్షులు బానోత్ వీరన్ననాయక్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షులు భానోత్ వీరన్ననాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ దేవిలాల్ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన బ్లాక్ లెవెల్‌స్థాయి క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు తొర్రూర్‌లో జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ క్రీడలు ఈ నెల 15,16తేదీల్లో నిర్వహించబడునున్నట్లు వారు తెలిపారు.

మొదలైన వట్టివాగు మినీ మేడారం జాతర

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని వట్టివాగు మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతర బుధవారం ప్రారంభమైంది. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాల మధ్య జాతర మొదలుకాగా మొదటిరోజు గ్రామ దేవతలకు పోలిపోయుట కార్యక్ర మాన్ని నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతరలె భక్తులకు సౌకర్యాలు కల్పించేందు జాతరకు ముందుగానే ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ అధ్యక్షులు పెనక నాగయ్య, ప్రధాన కార్యదర్శి దారం సిద్ధు, ప్రధాన కార్యదర్శి కారం లక్ష్మయ్య, కమిటీ సభ్యులు వాసం భద్రయ్య, తాటి సుధాకర్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు
ఎస్ఐ గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-గూడూరు



ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే సదరు వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. మండలంలోని వాగులు, కాలువల నుండి ముందస్తు అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్ట విరుద్ధమని, దీన్ని అతిక్రమించి ఎవరు వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవా ణాను నిరోధించేందుకు 100కు డయల్ చేసి సహకరించగలరని సూచించారు.

ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఆరు నెలలలోపు ఉద్యోగ విరమణ పొందనున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అంగ వైకల్యం గల వారికి ఎన్నికల విధుల నుండి మినహించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సిబ్బందిని నియమిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాతిపదికన ఎన్నికల విధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, వివిధ మండలాల బాధ్యులు ఎస్ రామలింగారెడ్డి, తీగల రమేష్, ఓదెల శివకుమార్, గుగులోత్ బాలాజీ, చిందం శ్రీనివాస్, బి ప్రకాష్, సోమ రవి, ఎం మధుసూదన్ రావు జి ప్రకాశం, దబ్బా నరేష్, శ్రీనివాస్, ఎండి ఉస్మాన్, ఎస్ నాగేశ్వరరావు రవీందర్ పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి
ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాంనాయక్

నవతెలంగాణ పెద్దవంగర



గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలకు తరలిరావాలని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్ పిలుపునిచ్చారు. బుధ వారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గిరిజన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాల అభివృద్ధికి సేవాలాల్ చేసిన కృషిని కొనియాడారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసి, సంస్కరణలకు సేవాలల్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 15న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తండాల నుండి గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ జ్యోతివెంకన్న, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్‌నాయక్, ధరావత్ శంకర్ నాయక్, బానోత్ సోమన్న, బానోత్ చంద్రశేఖర్, నాయకులు సుధాకర్, రమేష్, యాకన్న, మోతిరాం పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని అమ్మపురం పరిధిలోని ఎంపిటిసి 1, ఎంపీటీసీ 2 అమ్మపురం, కానాపురం, జీకే తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లోబీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తమ్మెర వీరభద్రరావు, కడెం యాకయ్య ముద్దం వీరారెడ్డి, కడారి జయసింహారెడ్డి, కొత్తూరు రమేష్, మాచర్ల వీరేష్, మందుల రవీందర్‌రెడ్డి, ముడుపుల వెంకటరెడ్డి, మయూరి వెంకన్న, మార్క శ్రీనివాస్, చీకటి సోమయ్య, అబ్దుల్లా ఈదునూరి రామచంద్రు, బచ్చలి వెంకన్న, దొనొక సైదులు, గూడెల్లి ఎల్లయ్య, గుంటుక వెంకటేష్, గట్టు నవీన్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాను ఎగిరేయాలి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగిరేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు కోరారు. బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో నిర్వహించని సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ మంగంపెళ్లి శ్రీనివాస్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్‌గౌడ్, గ్రామ పార్టీ ఇన్చార్జి మాచర్ల వెంకన్నగౌడ్, గ్రామ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ కర్నే నాగరాజు, మండల నాయకులు లేగల వెంకటరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో...

ఇంచర్ల గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

అభినందించిన అధ్యాపక బృందం

నవతెలంగాణ- ములుగు

నిన్న వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లాలోని ఇంచర్ల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి బుధవారం తెలిపారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జర్పుల అనిల్ 91 శాతం, బానోతు ప్రవీణ్ 49 శాతం, బోడ అంజి 41శాతం, మాలోతు సిద్ధు 41శాతం ఫలితాలు సాధించారన్నారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో అద్భుత ఫలితాలు సాధించడం పట్ల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, ఇంచర్ల, ప్రధానోపాధ్యాయులు ఎ ఝాన్సీ రాణి హర్షం వ్యక్తం చేశారు.

లక్ష్మీ దేవరకు వైభవంగా ఎదురుకోలు

రెండవ రోజు పోటెత్తిన యాత్రికులు

నవతెలంగాణ-మంగపేట



వీర వనితల జాతరైన నెమళ్ల గుట్ట సమ్మక్క సారమ్మ నాగులమ్మ జాతరలో రెండవ రోజు బుధవారం ప్రధాన పూజారి కుంట్ల నరేష్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవరకు ఎదుర్కోలు జోగు తిరగడం కార్యక్రమం గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. సమీప సూరిపల్లి గుట్టల నుండి తీసుకువచ్చిన లక్ష్మీ దేవరకు జరిపిన ఎదురుకోలును తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. నెమళ్ళ గుట్ట సమీపంలోని గౌరారం వాగులో స్నానాలు ఆచరించి ఎదురుకోలు సమయంలో ఎదురు వెళ్లి పొర్లు దండాలు పెట్టారు. జాతర ప్రాంగణంలోని మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. వనాల మధ్య గ్రామాలకు దూరంగా గుట్టపై జరుగుతున్న జాతరకు విచ్చేస్తున్న యాత్రికుల కోసం జాతరలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

'ప్రత్యేక'మా... పొడిగింపా?

పంచాయతా ?....పరిషతా?

స్థానిక' ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ !

పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు

రిజర్వేషన్లు తేలకపోవడంతో హైరానా...

ఏర్పాట్లలో బిజీగా అధికార యంత్రాంగం

నవతెలంగాణ-మల్హర్‌రావు





స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తోంది. నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలైనా ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. తొలుత గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు షెడ్యూల్ ను ప్రకటిస్తుందా? అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిన నేపథ్యంలో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా కొత్తగా రిజర్వేషన్లు ఖరారు చేస్తారా? అనే దానిపై గ్రామాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. రాజకీయ నాయకుల అభిప్రాయాల ప్రకారం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచితే 50శాతం దాటే అవకాశం ఉన్నందున రిజర్వేషన్ల పెంపు ప్రస్తు తం సాధ్యపడకపోవచ్చని చెబుతున్నారు. పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసి ఏడాది దా టింది. ఎంపిటిసి,జెడ్పిటిసి సభ్యుల పదవీకాలం ముగిసి ఏడు నెలలైయింది. ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేక పాలన కొనసాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అను గుణంగా పంచాయతీ, పరిషత్ ఎన్నికల నిర్వహణ దిశగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బ్యాలెట్ బాక్సుల ఏర్పాట్లను గ్రామపంచాయతీల్లో సిద్ధం చేశారు. ఈ నెల 15లోపు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతోందనే ప్రభుత్వ సంకేతాల నేపథ్యంలో ఏ ఎన్నికలు ముందు నిర్వహిస్తారో స్పష్టతనివ్వకపోవడంతో అంతగా పెద్దయెత్తున చర్చ సాగుతోంది.

మల్హర్‌రావు మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలు 15 ఉండగా వార్డుల స్థానాలు 128, ఎంపీటీసీ స్థానాలు 7, జెడ్పీటీసీ స్థానం 1 ఉంది. ఆయా స్థానాలు కైవసం చేసుకునేందుకు ముందస్తు వ్యూహాలు చేస్తున్నారు. ఆశావహులు ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమ వ్వడంతో పల్లెల్లో రాజకీయ సందడి కనిపిస్తోంది. యువత, మహిళలను ఆకట్టుకునే దిశగా ముందుకు సాగు తున్నారు. తమకు ఈ ఎన్నికల్లో మద్దతిస్తే గ్రామంలోని పెండింగ్ సమస్యలన్నిం టినీ పరిష్కరించడంతో పాటు గ్రామానికి అవసరమైన ఆర్థిక వనరులను సమీకరించడంలో అండగా నిలుస్తామని హామీలు గుప్పిస్తుండడం విశేషం. మరి కొన్ని గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు వరకు ప్రభావితం చేయనున్నాయి. అలాంటి వాటిని గుర్తిం చిన ఆశావహులు వాటి ఆశీర్వాదాన్ని కూడగట్టుకునే ప్రయత్నం చేస్తుం డటంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈఓ

నవతెలంగాణ-మహదేవపూర్



10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ సూచించారు. బుధవారం మహదేవపూర్ మండలంలోని బాలుర, బాలికల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రీ ఫైనల్ మోడల్ హిందీ పరీక్ష నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. మహదేవపూర్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన విద్యార్థులలో ఏ స్థాయిలో ఉందో పరిశీలించారు. బొమ్మపూర్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ సందర్శించి విద్యార్థులకు వార్షిక పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. మండలంలోని కేజీబీవీని సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో వార్షిక పరీక్షలకు సంబంధించి ఉత్తమ ఫలితాలను సాధించడానికి మార్గ నిర్దేశం చేశారు. మండలంలోని పాఠశాలలో అపార్ సమస్యలను ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ నివృత్తి చేయడం జరిగింది. వారి వెంట డీసీఈబీ అసిస్టెంట్ కార్యదర్శి చల్ల కిషన్ రెడ్డి ఉన్నారు.

కాళేశ్వరంలో గోదావరి హారతి

నవతెలంగాణ-కాళేశ్వరం



దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బుధవారం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు ఆలయం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ మహేష్, దేవస్థానం సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, మహిళలు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

బీసీ సమస్యలు పరిష్కరించాలి

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

భీమనాథుని సత్యనారాయణ, వేముల శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రంలో ఉన్న బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల సమస్యలు పరిష్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భీమనాథుని సత్యనారాయణ, వేముల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకి వినతి పత్రం అందించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో బీసీ భవనాలు నిర్మించాలని, దేశ జనగణలో కుల గణన జరపాలని కోరారు. తదితర సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు క్యాతరాజు సతీష్, జంపాల పవన్,కుక్కల రాంబాబు, మహమ్మద్ జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

నెత్తురోడుతున్న కాళేశ్వరం రహదారి


ఇసుక లారీల బీభత్సం

వరుస ప్రమాదాలతో ప్రజల్లో భయం

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మహదేవపూర్

వరుస రోడ్డు ప్రమాదాలతో కాళేశ్వరం రహదారి నెత్తురోడుతోంది.



జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీలకు వచ్చే లారీలతో అనేక ప్రమాదాలు ఉన్నాయని, రోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కాటారం, మహాదేవపూర్-కాళేశ్వరం రహదారులపై వరుస భారీ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యి. ఒక వైపు ఇసుక లారీ లతో ప్రమాదాలు మరోవైపు ధ్వంసం అయిన రహదారి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాటారంలో ఇసుక లారీ ఢీ కొట్టడంతో రెండు కాళ్ళు కోల్పోయిన సంఘటన మరువక ముందే మహాదేవపూర్ మండలం ఎడపల్లి బస్టాండ్ సమీపంలో బుధవారం భూ పాలపల్లికి చెందిన వారు కాళేశ్వరం నుండి వస్తుంటే ఇసుక లారీ ఢీ కొట్టి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వరుస సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం స్పందించక పోవడం గమనార్హం. కాటారం సబ్ డివిజన్ లో ఇసుక లారీలకు రెడ్ కార్పెట్ వేసినట్టు ఉందని, ఇకనైనా ప్ర భుత్వ యంత్రాంగం స్పందించి ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు, గతంలో మాదిరిగా నో ఎంట్రీ విధానాన్ని తీసుకురావాలని, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎండి అలీమ్ ఖాన్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి బస్టాండ్ సమీపంలో బుధవారం మోటార్ సైకిల్‌ను ఇసుక లారీ ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మోటార్ సైకిల్ పై కాలేశ్వరం దర్శనం చేసుకుని భూపాలపల్లికి వస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. నిందితులు కాళేశ్వరం వైపు పరారైనట్టు స్థానికులు తెలిపారు. గాయపడిన వారినే ఎన్డీఆర్ఎఫ్ బృందం వెంటనే గాయపడిన వారిని మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో భూపాలపల్లికి చెందిన రమేష్, వైద్య లక్ష్మి ప్రసాద్, గాజుల ప్రేమ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా..

పట్టించుకోని అధికారులు : సీపీఐ(ఎంఎల్) లిబరేషన్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల, చిట్యాల మండలాల్లో అక్రమ ఇసుక రవాణా మూలంగా భూ గర్భజలాలు అడుగంటిపోతున్నాయని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టేకుమట్ల మండలం కలికోటపల్లి శివారు మానేరు నుండి చిట్యాల మండలం కల్వపల్లి మానేరు నుండి నిరంతరం ఇసుక దోపిడీ జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు. కొంతమంది నాయకులు అట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ రవాణా మూలంగా చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి ఉందని అన్నారు. ఇంత అక్రమదందా కొనసాగుతున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని, యాసంగి పంటలకు రైతులకు నీరు అందించే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మున్నూరుకాపు జనాభా తగ్గించడంలో రాజకీయ పార్టీల రహస్య ఎజెండా

మార్చి 9న కులగణన రణభేరి నిర్వహిస్తాం..

మున్నూరుకాపు సంఘం పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య

నవతెలంగాణ-మంగపేట



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణన కార్యక్రమంలో బీసీ జనాభా తగ్గింపుతో పాటు, మున్నూరుకాపు ప్రజల సంఖ్య ను లెక్కింపులో పూర్తిగా తగ్గించి రాజకీయ రహస్య అజెండా అమలు చేసారని మున్నూరుకాపు సంఘం పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండలశాఖ అధ్యక్షులు జగదాబి సాంబశివరావు పటేల్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పెంటయ్య పటేల్, ప్రత్యేక ఆహ్వానితునిగా సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఒక తప్పుల తడక అని, అదొక చిత్తు కాగితంతో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జితో డెడికేషన్ కమిషన్ వేస్తే ప్రయోజనం ఉండేదని, కానీ ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ ను నియమించిందన్నారు. ప్రభుత్వానికి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటికే బీసీ కులగణన విషయంలో తప్పుల మీద తప్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బీసీ డెడికేటెడ్ కమిషన్ విషయంలో మరోసారి తమకు చిత్తశుద్ధి లేదని నిరూపించుకుందని ఆరోపించారు. మున్నూరుకాపు సంఘం మంగపేట మండల అధ్యక్షులు,జగదాబీ సాంబ శివరావు పటేల్, ఉపా ధ్యక్షులు మేడ ఆదినారాయణ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో చెప్పినట్టు 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ,మున్నూరుకాపు సంఘం ప్రజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే, మార్చి 9న బీసీ కులగణన రణభేరి పేరిట 'చలో హైదరాబాద్ లక్షలాది మంది బీసీలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. మున్నూరుకాపు ప్రజల జనాభా ను 40 లెక్కను బారసా ఎస్.కె.ఎస్ సర్వే లో 30 లక్షలకు తగ్గించారని, దానిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమీకరణాలు, రహస్య ఎజెండాతో 15 లక్షలకు పూర్తిగా తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో 30 లక్షల మంది మున్నూరుకాపు ప్రజలతో రాష్ట్ర రాజధానిలో రణభేరి-యుద్ధభేరి"మోగిస్తామని, సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీ కులగణనతో ఏర్పడిన గందరగోళ పరిస్థితులపై ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చర్చించామని, దానిపై సీఎం ద ష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశవరావు హామీ ఇచ్చారన్నారు.కార్యక్రమంలో పలువురు మున్నూరుకాపు సంఘం మండల,గ్రామ ప్రతినిధులు, నాయకులు,సబ్యులు పాల్గొన్నారు.

గట్టమ్మ దేవాలయం ఆదాయానికి గండి

గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తున్న అధికారులు

నవతెలంగాణ - ములుగు



గట్టమ్మ దేవాలయం ఆదాయంకు అధికారులు గండి కొడుతూ గ్రామ పంచాయతీ హక్కులను కాలరాస్తున్నారని మాజీ సర్పంచ్ దానర రమేష్ ఆరోపించారు. జిల్లా అధికారుల తీరును వ్యతిరేకిస్తూ బుధవారం గ్రామస్తులతో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో నిరసన తెలిపి ఆయన మాట్లాడారు. జిల్లాలోని ములుగు మండలం జాకారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గట్టమ్మ దేవాలయం వద్ద మినీ మేడారం జాతర జరుగుతున్న సందర్భంలో ప్రతిసారి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులైన డిఎల్ పిఓ, ఎంపీఓ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించి గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూర్చి వచ్చిన ఆదాయంతో భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పించేవారని అన్నారు. అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా, జాకారం గ్రామపంచాయతీ తరపున టెండర్లు వేయకుండా ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. హైకోర్టు ఆర్డర్ ను సైతం లెక్క చేయకుండా గతంలోని రికార్డులను పరిశీలించకుండా చోద్యం చూస్తున్నారన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు...

యూరియాను వినియోగించి అధిక దిగుబడి సాధించాలి

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎం విజయభాస్కర్

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచామని కావున వినియోగించి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రబీ సీజన్ లో 85,675 ఎకరాల్లో వరి, 16,843 ఎకరాల్లో మొక్కజొన్న, ఇతర ఉద్యాన పంటలతో కలిపి మొత్తం 22,670 ఎకరాలు సాగు అయినట్లు తెలిపారు. ఈ సాగు విస్తీర?ం జిల్లా మొత్తం 1,25,118 ఎకరాలుగా ఉందని ఈ విస్తీరా?నికి అవసరమైన 18,800 టన్నుల యూరియా అవసరమని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పటికే జిల్లాలో రైతాంగం నవంబర్ మొదటివారం నుంచి ఇప్పటివరకు 10,513 టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిల్వలు నేటి కి 2570 టన్నుల యూరియా నిల్వ ఉందని తెలిపారు. ఇంకా జిల్లాకు 5,717 టన్నులు అవసరం ఉందని, ఫిబ్రవరి, మార్చి నెలలో రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. జిల్లాకు మార్క్ఫెడ్ ద్వారా 2వేల టన్నులు యూరియా కమిషనర్ కేటాయింపు చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే డీలర్లు వద్ద కూడా యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో దాదాపుగా అన్ని ఎరువుల దుకాణాలలో నానో యూరియా అందుబాటులో ఉందని, ఇది యూరియా కంటే కూడా ఉత్తమంగా పనిచేస్తుందని అని శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారని తెలిపారు. కాబట్టి రైతాంగం అందుబాటులో ఉన్న నానో యూరియాను కూడా సమర్థవంతంగా వాడుకొని తమ పంటల దిగుబడిని సాదించాలని ఆయన సూచించారు.

డీవైఎఫ్ఐ జిల్లా మహాసభల విజయవంతం చేయాలి

జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కోరారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో పత్రికా సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ... జిల్లాలో రెండు సంవత్సరాల పాటు విద్యా వైద్యం ఉపాధి అంశాలపై పోరాటాలు చేశామన్నారు. పెరిగిన ధరలకు వ్యతిరేకంగా మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరసనలు తెలిపినట్టు చెప్పారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించి సమాజాన్ని కాపాడుకోవాలనే నినాదంతోని జిల్లావ్యాప్తంగా 120 కిలోమీటర్లు 7 రోజులపాటు 36 గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి విజయవంతం చేసినట్టు చెప్పారను. భవిష్యత్తులో భూపాలపల్లి జిల్లాలో కోల్ శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారం,జెన్ కో సింగరేణి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని జిల్లాలో ఉన్న 75 శాతం మంది యువకులకు ఉద్యోగాలు కల్పనకు పోరాటాలు, కార్యాచరణపై మహాసభలలో చర్చించబోతున్నామని తెలిపారు. మార్చి 25, 26 తేదీలలో జరిగే మహాసభల విజయవంతనికి సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం కవిత,జిల్లా ఉపాధ్యక్షురాలు బంధు సుజాత, అంబాల స్వర్ణలత, జిల్లా కమిటీ సభ్యులు,అఫ్సర్ స్వాతి పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి

జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తుల రవి

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా ఏటూర్‌నాగారం, వాజేడు మండల కేంద్రంలో ఉన్న ఐటీఐలలో ఏటా ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు ఉత్తీర్ణత సర్టిఫికెట్లు వచ్చిన వెంటనే ములుగు జిల్లాలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తుల తుల రవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. www.employment. telangna.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు పొందొచ్చని ఆయన తెలిపారు.



సమ్మక్క వన దేవతకు

చర్ప వంశీయులు చెలపెయ్య బహుకరణ

తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ

నవతెలంగాణ -తాడ్వాయి



మేడారం వనదేవతల జాతరలో సమ్మక్క వనదేవతకు పూర్వం నుండి చర్ప వంశీయులు చెలపెయ్య బహుకరణ కీలకమైన ఘట్టం. గతంలో చర్ప భోజారావు ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుండి ఆయన మాజీ ఎమ్మెల్యేగా ఉన్నన్ని నాలుగు సమ్మక్కకు చెలపెయ్యను మొక్కులు చెల్లించేది. అందులో భాగంగా మేడారం మినీ జాతరకు బుధవారం చెర్ప వంశీయుల ఆడబిడ్డలు మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ- సత్యనారాయణ, జయశ్రీ-కీర్తిశేషులు వీరయ్య, అరుణశ్రీ- మాధవ రావు ఆడబిడ్డలు అల్లుళ్ళు, వారి వంశీలు చెర్ప నేతాజీ, గోపాల్, జునేష్ చెలపెయ్యను సమ్మక్క వన దేవతకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఊరట్టంలో పండగ వాతావరణం నెలకొంది. ఆదివాసి నృత్యాలు డోలు వాయి ద్యాలతో సమ్మక్క పూజారులు ఊరటం చేరుకొని, చెలపెయ్యను స్వీకరించారు. డోలు వాయిద్యాలతో ఆదివాసి నృత్యాలతో ఊరటం నుండి కాలినడకన మేడా రం చేరుకొని, గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు చెల్లిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ డిప్యూటీ డిఎం హెచ్ ఓ గొంది సత్యనారాయణ, గొంది జయశ్రీ, వీరయ్య (లేట్), కాకా మాధవరావు, కాక అరుణ, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధమైన జగ్గారావు, పూజారులు, మహిళలు, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు, ఎల్ఐసి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ చేల సత్యం, చర్ప వంశీయులు నేతాజీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



'వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-కాళేశ్వరం

వర్షాకాలంలో వచ్చే వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్డీఆర్ఎఫ్ టీం కమాండర్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్ కుమార్ బెహరా అన్నారు. బుధవారం కాళేశ్వరం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వరదలపై, అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి డెమో ద్వారా వివరించారు.అలాగే గుండె ప్రమాదం తదితరులు గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీవో ప్రసాద్, ఎన్డీఆర్ఎఫ్ బృందం బి గోవిందరావు, ప్రసాద్‌రావు, మనిబాబు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డిని ఆదిరించాలి

నవతెలంగాణ- ములుగు

నల్గొండ-వరంగల-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్టీయూ నాయకులు కోరారు. బుధవారం కళాశాలల పనివేళల అనంతరం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులను కలసి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మోడల్ స్కూల్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం అందేటా కృషి చేస్తానని అన్నారు. 010 ద్వారా వేతనాలు ఇప్పిచ్చేలా, ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి అందేలా కృషి చేస్తానని అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించిన అనంతరం మొదటి ఆరు నెలల్లోపే సీపీఎస్ రద్దుకు పోరాడతానని అన్నారు. తదితర ఉపాధ్యాయుల సమస్యలు , డిమాండ్లు పరిష్కరించేందుకు పాటుపడతానని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, మాజీ ఉమ్మడి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ దేవులపల్లి సత్యనారాయణ , పీఎం టిపి (ప్రోగ్రెసివ్ మోడల్ టీచర్స్ అసోసియేషన్,) రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్, మరో మాజీ ములుగు జిల్లా అధ్యక్షుడు శ్రీ కాసర్ల రమేష్, గోవిందరావుపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కణతల నాగేశ్వరరావు, పాడియా తులసి రామ్, ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సానికొమ్ము ముకుంద రెడ్డి, శివప్రసాద్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రాజయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

గురువారం | ఫిబ్రవరి 13, 2025 | www.navatelangana.com

అగ్రంపహాడ్‌లో మినీ మేడారం జాతర ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర బుధవారం ప్రారంభమైంది. నేటి నుండి నాలుగు రోజుల పాటు జాతర సాగుతుంది. అగ్రంపహడ్ చుట్టూ గ్రామాలతో పాటు మండలంలోని ఆయ గ్రామాలు భక్తులు తరలి వచ్చి సమ్మక- సారలమ్మ లను దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు పిల్లాపాపలతో పెద్దల వద్ద చేరుకొని తల్లుల దీవెనలతో గద్దెల వద్ద సేద తీరారు. భక్తుల సౌకర్యార్థం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు జాతర ప్రాంగణంలో ఫస్ట్ ఎయిడ్ క్యాంపు ఏర్పాటు చేశారు.



జాతరలో ప్రథమ చికిత్స శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర బుధవారం ప్రారంభమైంది. నేటి నుండి నాలుగు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. జాతర ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం శిబిరాన్ని ప్రారంభించారు. బుధవారం డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ విజయ్ కుమార్, ఎస్ సి డి ఓ డాక్టర్ అహ్మద్ ఇఫ్తాకర్, డీఎంఓ అశోక్ రెడ్డి, సిహెచ్ఓ మదన్ రెడ్డి లు సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్యాంపులో అందుతున్న వైద్య సేవలపట్ల సంతృప్తి వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పా లీలా, సిహెచ్ఓ జునేద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



నేటితరానికి ఆదర్శం కామ్రేడ్ మనోహర్

- **నేడు మనోహర్ నాలుగవ వర్ధంతి**





నవతెలంగాణ-పరకాల

పరకాల ప్రాంతంలో సిపిఎం పార్టీ అంటే రైతు మనోహర్. రౌతు మనోహర్ అంటే సీపీఐ(ఎం). ఇక్కడి ప్రజలకు పార్టీ వేరు రైతు మనోహర్ వేరుకాదు. పార్టీనినే మనోహర్‌గా సీపీఐ(ఎం) పార్టీలో చివరి కంటూ అంకితభావంతో పని చేసిన రైతు మనోహర్ నిబద్ధతగల కమ్యూనిస్టువేత్తగా ఆదర్శప్రాయులు.ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగుబాటు ప్రదర్శించకుండా పరకాల చరిత్రలో సిపిఎం పార్టీ నేతగా రైతు మనోహర్ తనకంటూ ఒక ప్రత్యేక మోర్ వేసుకున్నారు. ఇక్కడ జరిగిన ప్రజా ఉద్యమాలను గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఏదైనా అందులో రైతు మనోహర్ ప్రస్తావన ఉంటుంది. మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామంలో 1930 జూన్ 5వ తేదీన జన్మించిన రైతు మనోహర్ తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఉద్యమకారులకు కొరియర్‌గా పనిచేశారు. అప్పటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చేరి సామాన్య కార్యకర్త నుండి సిపిఐ పరకాల తాలూకాసమితి కార్యదర్శిగా రెండు పర్యాయాలు పనిచేశారు, మొగుళ్లపల్లి మండల కార్యదర్శిగా రెండు పర్యాయాలు, పరకాలసమితి సభ్యులుగా ఐదేళ్లు ప్రజా ప్రతినిధిగా విశేష సేవలను అందించారు. పరకాల ప్రాంతంలో జరిగిన భూ పోరాటంలో పేదలకు భూపంపిణీ చేసిన ఘనత రైతు మనోహర్ కే దక్కుతుంది. రైతు కూలి ఉద్యమాలు నిర్మిస్తూ వ్యవసాయ కూలి రేట్లు పెంపు కోసం అసమాన పోరాటాలు చేసినట్లు నాటి తరంనాయకులు నేటికి చెప్పుకోవడం విశేషం. 1996లో సిపిఎం పార్టీలో చేరి పరకాల డివిజన్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. పరకాల పట్టణంలో అప్పటి ప్రజాశక్తి పత్రికను నడపడం కోసం భుజానికి సంచి వేసుకుని సైకిల్ పై తిరుగుతూ అనేక సంచికలను స్వయంగా చందాలు చేర్పించేవారు. ఆయన పేరుతో స్వయంగా పత్రికా ఏజెన్సీని నిర్వహించడం చెప్పుకోదగ్గ విశేషం. సిపిఎం సిద్ధాంత సంచిక మార్క్సిస్టు, ప్రజాశక్తి ఎప్పుడూ తన సంచిలో పెట్టుకుని వాటి ప్రాధాన్యతను అవకాశం చిక్కిన ప్రతిచోట వివరించేవాడని ఇప్పటికీ పలువురు గుర్తు చేసుకుంటూ ఉంటారు. కమ్యూనిస్టు ఉద్యమంలో చివరి కంతా పని చేసి పార్టీ బలోపేతానికి ఎంతగానో కషి చేసిన మనోహర్ మన మధ్య లేక నాలుగు వసంతాలు గడిచిపోయాయి అనేది మింగుడు పడలేని అంశం. ఇది ఏమైనా రౌతు మనోహర్ ఆశయం నేటితరం కమ్యూనిస్టు నాయకులకు స్ఫూర్తిదాయకం

వర్ధంతి సభలు విజయవంతం చేయాలి : బొట్లచక్రపాణి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు

కామ్రేడ్ రౌతు మనోహర్ నాలుగవ వర్ధంతి సభ పరకాలలోని ఆయన స్వగృహం నందు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి కమ్యూనిస్టు సహచరులు, ప్రజా ఉద్యమకారులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.

హంతకుడిగా మారిన పంచాయతీ పెద్ద

- **ఎట్టకేలకు వీడిన వృద్ధురాలి హత్య మిస్టరీ**
- **ఛాలెంజ్‌గా తీసుకున్న సీపీ అంబర్‌కిషోర్‌ఝా**
- **19 నెల ఉత్కంఠకు తెర**



నవతెలంగాణ-పరకాల

గుట్టలో గుర్తుతెలియని మృతదేహంపేరుతో అప్పట్లో సంచలనం సృష్టించిన హత్య కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. 19 నెలలకు పైగా సాగిన దర్యాప్తులో పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. ఈ కేసులో పంచాయతీ పెద్ద హంతకుడుగా నిలిచిన వైనం విస్తుగొలుపుతుండగా అల్ట్రా కారులో శవంతో అప్ అండ్ డౌన్ 250 కిలోమీటర్లు అతడు చేసిన ప్రయాణం క్రైమ్ థ్రిల్లర్ మూవీనే తలదన్నేలా అబ్బురపరుస్తుంది. ఇందుకు సంబంధిం చిన పూర్తి వివరాల్లోకి వెళితే 2023 జూన్ 6న గుట్టలో గుర్తుతెలియని మృతదేహం పేరుతో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసు తెలిసిందే. ధర్మారం గ్రామపంచాయతీ కార్యదర్శి బీ.భార్గవి ఫిర్యాదు మేరకు అప్పటి డిసిపి కరుణాకర్, ఏసీపీ శివరామయ్య, సీఐ పుల్యాల కిషన్ ఘటనా స్థలాన్ని సందర్శించి క్లూస్ టీం,పోలీస్ జాగిలాలతో విచారణ చేపట్టినప్పటికి కేసు మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా దర్యాప్తును ఎప్పటికప్పుడు కొనసాగిస్తూ ఎట్టకేలకు హత్య కేసు మిస్టరీకి తెరదించారు. కేసుకు సంబంధించి బుధవారం డీసీపీ రవీందర్, ఏసీపీ సతీష్‌బాబుతో కలిసి పరకాల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన మృతురాలు వాడికాల బొందమ్మ (70) తనకున్న10 గుంటల భూమి పంపకంలో కొడుకు, కూతుళ్లకి మధ్య తరచూ వివాదం రగులుతూ ఉండేది. బొందమ్మ కూతుర్ల పక్షం వహించగా కుమారుడు తన పేరున చేయాలంటూ తల్లిపై ఒత్తిడి తీసుకొచ్చేవాడు. అందుకు గ్రామంలో పంచాయితీ నిర్వహించగా అదే గ్రామానికి చెందిన రాజిరెడ్డి పెద్దమనిషిగా కొడుకు పక్షం వహిస్తూ బొందమ్మను కొడుకు పేరున పట్టా చేయాలంటూ ఒత్తిడి చేసేవాడు. ఇదంతా జీర్ణించుకోలేని బొందమ్మ కోపంతో 2023 జూన్ 25న రాజిరెడ్డి ఇంటికి వెళ్లి నా కుటుంబంలో జోక్యం చేసుకోవడానికి నీవు ఎవడంటూ ధూషించింది. దీంతో కోపోద్రిక్తుడైన రాజిరెడ్డి బొందమ్మపై చేయి చేసుకోగా ఆమె కిందపడి స్పృహ కోల్పోవడంతో అదే అదునుగా రాజిరెడ్డి ఇంట్లో ఎవరు లేకపోవడంతో మృతురాలి గొంతు నులిమిచంపినట్లు పోలీసులు వెల్లడించారు.

అనంతరం మృతదేహాన్ని రాజిరెడ్డికి చెందిన అల్ట్రా కారులో వెనక సీటులో కూర్చోబెట్టి ఎవరూ లేని ప్రదేశంలో పడవేద్దామని బయలుదేరుతాడు. రోడ్డుపై ఎక్కడ చూసినా వాహనాలు ఎదురు పడుతుండడంతో ఎక్కడ శవాన్ని పడవేయలేక అలాగే ప్రయాణాన్ని కొనసాగిస్తూ వేములవాడకు చేరుకుంటాడు. సాయంత్రం వరకు వేములవాడలో గడిపి ఎవరికి అనుమానం రాకుండా అక్కడ పత్తి విత్తనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

అనంతరం తిరిగి మరల వేములవాడ నుండి బయలుదేరి హుజురాబాద్ వయ నడికూడ మీదుగా ధర్మారం గ్రామానికి చేరుకుని ధర్మారం శివారులో గల కెనాల్ కాలువ పక్కనుండి కొద్దిగా లోపలికి వెళ్లి కల్వర్టు పక్కన వ్యవసాయ భూమిలో రోడ్డుపై శవాన్ని పడవేసాడన్నారు. హత్య కేసులో తనపై ఎవరికి అనుమానం రాకుండా దొంగల పనిగా కేసును డైవర్ట్ చేయడం కోసం ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారుగాజులు, బంగారు గొలుసు, చెవుల కమ్మలు తీసుకుని ఆమె ముఖం గుర్తించకుండా బండరాయి ముఖంపై ఎత్తేసి చంపినట్లుగా నిందితుడు ఒప్పుకోవడం జరిగిందన్నారు.

అనంతరం బంగారు వస్తువులను కరిగించి అతడు మరో రెండు గ్రాముల బంగారం కలిపి రెండు ఉంగరాలు ఒక కడియం చేయించుకోవడం జరిగిందన్నారు. అనంతరం వాటిని ముత్తూట్ ఫైనాన్స్ పరకాలలో కుదువబెట్టి అప్పు తీసుకున్నట్లు దర్యాప్తులో గుర్తించామన్నారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి సాంకేతికత ఆధారంగా నిందితుడిని గుర్తించడం జరిగిందన్నారు. అతడి వద్ద నుండి రెండు గోల్డ్ రింగ్స్, ముత్తూట్ ఫైనాన్స్ రిసిప్ట్, అల్ట్రా కార్, గోల్డ్ రిసిప్ట్, ఒక మొబైల్ స్వాధీనం చేసుకుని నిందితుడు రాజిరెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీసీపీ రవీందర్ తెలియజేశారు. నేరం చేసిన తదుపరి ఎంత తప్పించుకోవాలనిచూసిన చట్టం ముందు ఓడిపోవాల్సిందేనని ఈ సందర్భంగా డిసిపి నేరస్తులను హెచ్చరించారు.

మిస్టరీని ఛేదించిన పోలీసులకు నగదు ప్రోత్సాహం....

సుమారు 19 నెలలకు పైగా మిస్టరీ కేసును చేదించడంలో కషి చేసిన పోలీసులను డీసీపీ అభినందించారు. సాంకేతికత ఆధారంగా నిందితుడిని గుర్తించి మిస్టరీని చేదించిన శాయంపేట, పరకాల సిఐలు రంజిత్ రావ్, క్రాంతి కుమార్, శాయంపేట, దామెర ఎస్ఐలు, పరమేశ్వర్,కొంక అశోకులను డిసిపి నగదు ప్రోత్సహం అందించి శాలువాతో సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

నవతెలంగాణ-వేలేరు



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కషి చేద్దాం, రానున్న రోజులు కరుడుగట్టిన కాంగ్రెస్ నేతలవే అని టీపీసీసీ కార్యదర్శి బొజ్జ సమ్మయ్య యాదవ్, వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వేలేరులో అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల, గ్రామస్థాయి ఎన్నికలు రానున్న నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకుల పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి సంపత్ నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొజ్జ సమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జ సమయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు ఎక్కువయ్యారని, దాదాపు సంవత్సరం క్రితం పార్టీలో కొందరు దొంగ నాయకులు చేరారని మొదటి నుండి తమకు వారిపై అనుమానంగానే ఉందన్నారు. వారు గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగి మండల అభివృద్ధికి ఏమాత్రం కృషి చేశారో అందరికీ తెలుసని అవకాశం స్వలాభం కోసం పనిచేసే అలాంటి దొంగ నాయకుల కుటీల పన్నాగాలు తమకు తెలుసన్నారు. మొదటి నుండి వారి నడవడిక కాంగ్రెస్ పార్టీలో చీలిక చేసే ప్రయత్నాలు చేశారని, ఇటువంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఏనాడు నమ్మదని తెలిపారు. ఇటువంటి స్వలాభం నీతిమాలిన రాజకీయ నాయకులకు కాంగ్రెస్‌లో చోటు ఉండదని గమనించి ఇటీవల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యతో కలిసి కేసీఆర్‌ను కలిసి మంతనాలు జరపడం తాము ఊహించిందేనని తెలిపారు. అదే కోవలోకి చెందే నాయకులు కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా చెలామని అవుతున్నారని అటువంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అందలం ఎక్కించుకోదని అన్నారు. నికార్సయినా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివద్ధే ఏకైక లక్షంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సమ్మిరెడ్డి, బొజ్జ రవీందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు గోదల రాజిరెడ్డి, సద్దాం హుస్సేన్, బిల్ల యాదగిరి, జల్తారు సంపత్ యాదవ్, నాయకులు గుజ్జుల రామ్ గోపాల్ రెడ్డి, మురావత్ లక్ష్మణ్ నాయక్, రణధీర్ రెడ్డి, మొగిలిచెర్ల సుదర్శనం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం ఫిబ్రవరి 13, 2025

కుమ్మరి సంఘం ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పాపయ్య పల్లి గ్రామానికి చెందిన ఇజ్జగిరి దేవేందర్ (33) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. బుధవారం ములుగు జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.6500 ఆర్థికసాయం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చేల్పూరి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కొత్తపెల్లి విజేందర్,పైడిపాల కుమార్,జిల్లా అసోసియేట్ అధ్య క్షుడు ఓదెల శరత్, జిల్లా కోశాధికారి కొత్తపల్లి బాబురావు,ఓదెల భాస్కర్,నాంపల్లి దేవేందర్, సము ద్రాల మహేందర్, వేములపెల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ప్రభుత్వం : శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ తనకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై ఇటీవల పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. బాధితుడు హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విష యం తెలుసుకున్న శ్రీనుబాబు బుధవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. హాస్పిటల్ వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజకవర్గం పలిమెలకు చెందిన మేడిగడ్డ వెంకటయ్య ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆస్పత్రి ఖర్చుల నిమితం మంత్రి శ్రీధర్ బాబు ను కోరగా రూ.2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

దుద్దిళ్ల శ్రీను బాబు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

హనుమకొండలోని చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కాటారం మండలంలోని విలాసాగర్ మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణని బుధవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన బోనాల ఉపేందర్‌ని, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ మమ కొండగొర్ల మల్లయ్య రోడ్డు ప్రమాదానికి గురికాగ వారిని బుధవారం హన్మకొండ లోనీ చక్ర వర్తి హాస్పటల్‌లో శీనుబాబు పరామర్శించారు.

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండలం సబ్‌స్టేషన్‌పల్లి కి చెందిన తోట రవి ఇటీవల గారేపల్లి ప్రధాన చౌరస్తా లో ఇసుక లారీ ఢీకొని ప్రమాదం లో రెండు కాళ్లు కోల్పోయాడు. బుధవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట యూత్ నాయకులు జక్కు రాకేష్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహ ముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కండెల మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బుధవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పక్కల సడవలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, గంట్ల దేవేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, మోత్కూరి రవి, మేకల మల్లయ్య, నిమ్మగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు, దస్సింగ్ నాయక్, నాయకులు సుధాటి సుగుణాకర్ రావు, ఖండేల వినయ్, జనగామ అజయ్, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ : యాణయ్య

నవతెలంగాణ-మంగపేట

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధి కార ప్రతినిధి యాణయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమరం బాలన్న తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు కుమారుడు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి కోడెం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రామ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిందేంటో చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు



విద్యార్థులను గోస పెట్టిన బీఆర్ఎస్ పార్టీ విద్యార్థుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గత పదేండ్ల పాలనలో ఏనాడూ విద్యార్థుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇంటికో ఉద్యోగం ఇస్తా అని చెప్పి నిరుద్యోగులను వంచించిన పార్టీ నేడు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మన నీళ్ళు, నిధులు, నియామకాలు మనకొస్తాయి అంటూ, ఆంధ్ర దొరల పాలన నుండి విముక్తి కావాలని తెలంగాణ ప్రజలు కొండతో ఆశతో బీఆర్ఎస్‌ను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నీళ్ళు రాలేదు, నియామకాలు కాలేదు, నిధులు మాత్రం కేసీఆర్ కుటుంబాలకు వెళ్ళాయి తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేం లేదని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రాన్ని ఇస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తా అని, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య ఇస్తానని నమ్మించి నిరుద్యోగులకు భవిష్యత్తు లేకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని, మెగా డీఎస్సీ వేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిందన్నారు. గ్రూపు పోటీ పరీక్షలు నిర్వహించిందన్నారు. వారికి కూడా ఉద్యోగాలు భర్తీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ దొరల పాలన వచ్చాక ఫీజ్ రీ-ఇంబర్సుమెంట్ పథకం ఇవ్వకుండా పేద విద్యార్థులకు ఇవ్వకుండా ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు. విద్యార్థులందరికీ విద్య భరోసా పథకం కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థినికి స్కూటీ అందజేస్తామని అన్నారు.

తునికాకు సేకరణకు ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం

నవతెలంగాణ-మహదేవపూర్



ఆదివాసులకు ఇతర పేద మధ్య తరగతి ప్రజలకు తునికాకు రెండవ ఆదాయ వనరుగా దశాబ్దాల కాలం నుండి కొనసాగుతూ ఉందని, అటువంటి తునికాకు సేకరణకు ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ కోరారు. మహ ముత్తారం మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తునికాకు సేకరణను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసే కుట్రలు చేస్తున్నాయని, నేటి వరకు ఏజెన్సీ మండలాల్లో తునికాకు సేకరణకు పనుల టెండర్లకు సంబం ధించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఆదివాసులు ఇతర పేద ప్రజలు వేసవికాలంలో తమకు రెండవ ఆదాయవనరు రాకుండా పోతుందని ఆందోళన చెందుతున్నారని అన్నారు. డిసెంబర్, జనవరి నెలలో తునికాకు సేకరణకు సంబంధించిన తునికాకు ప్రూనింగ్ పనుల ప్రక్రియ మొదలుపెట్టి తునికాకు కల్లాల ఏర్పాటుకు పిలిచేవారన్నారు. అటవీశాఖ అధికారులు తునికాకు సేకరణ పనుల ప్రక్రియ ఏర్పాట్లు చేయాలని కోరారు.అ లాగే 2016నుండి 2022వరకు పెండింగ్ తునికాకు బోనస్ లబ్ధిదారుల ఖాతాలో జమ చేయ కుండా, బోనస్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపించారు. వెంటనే లబ్ధిదారుల ఖాతాలో తునికాకు బోనస్ నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు.

ట్రామర్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -కోల్ బెల్ట్



సింగరేణి ట్రామర్ల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈ యు- సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-1ఎ ఇంక్లైన్ కార్మికులను కలిసి , సమస్యలను రాజయ్య అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని, ఎన్నికలలో బూటా బూట్లు ఇప్పిస్తామన్న నాయకులు ఇప్పుడు ఆ బూట్ల గురించి పట్టిం చుకోవడంలేదని, ట్రామర్లకు నాణ్యమైన చేతి తొడుగులు ఇవ్వడం లేదని అన్నారు. చలికాలంలో అందరి కార్మికులకు గరం కోట్లు ఇవ్వకుండా కేవలం కొందరికే ఇవ్వడం సరికాదన్నారు. బ్యాంకు హెడ్ పైన టబ్బులు కదలడం లేదని టబ్బులలో మల్వా పేరుకుపోవడం వల్ల టబ్బులు సరిగా కదలడం లేదని అన్నారు. టబ్బులలో మల్వా క్లీనింగ్ కొరకు కొన్ని ఏరియాలలో మిషన్ కూడా తయారు చేశారని అలాంటి మిషన్ లను ప్రతి గనిపై ఏర్పాటు చేయాలన్నారు.తద్వారా ప్రస్తుత ఉత్పత్తి సమయంలో టబ్బులలో మరింత బొగ్గు నింపే అవకాశం ఉంటుందని యాజమాన్యం దీనిపై ఆలోచన చేయాలన్నారు. గెలిచిన సంఘాల నాయకులు సేఫ్టీ కమిటీలలో అన్ని డిసిగ్నేషన్ సీనియర్ కార్మికులను తీసుకోవడం వల్ల ఆయా సమస్యలను వారి అనుభవం వల్ల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళే అవకాశం ఉన్నదని అన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని భారత యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షు డు అక్కల బాపుయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ అభ్యర్థులు తాము అధికారాలలోకొస్తే ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లింపులు, వేతనాలు పెంచు తా మని హామీలిచ్చి అమలు చేయలేదన్నారు. గతం మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం రూ.1000,రాష్ట్ర ప్రభు త్వం రూ.2వేలు మొత్తం కలిపి రూ.3వేలు మాత్రమే ఇ స్తున్నారని అన్నారు. మూడు నెలల కొకసారి ఇస్తు న్నా రని పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలు రోజుకు రూ.400 నుండి రూ.500 వరకు అంటే నెలకు కనీసం రూ.12వేల నుండి టు.15వేలు సంపాదిస్తున్నారన్నారు. కానీ, పాఠశాలలలో పని చేసే మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులకు కనీసం రూ.10వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వంట కార్మికుల తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో యువైఎఫ్ఐ సభ్యులు దయ్యం పోచయ్య, గడ్డం సమ్మయ్య పాల్గొన్నారు.



ఉత్పత్తి,ఉత్పాదకతపై అధికారులతో జిఎం సమీక్ష

నవతెలంగాణ -కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియా ఉత్పత్తి , ఉత్పాదకతపై ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి బుధ వారం ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లు, షిఫ్ట్ ఇన్చార్జి లతో జిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏరియా యొక్క బొగ్గు ఉత్పత్తి , ఉత్పా దకత వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేం దుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ రావాలంటే నిర్దేశించిన టన్నుల బొగ్గు రవాణ జరిగేలా చూడాలని, కార్మికులు 22 రోజులకు తగ్గకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కవింద్ర, కేటికె ఓసి శ్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట రామ రెడ్డి, కేటికె ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ భిక్ష మయ్య, ఎజిఎం ఎస్ జోతి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు.

సింగరేణి పాఠశాలలో చదువు - జీవితానికి మలుపు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి పాఠశాలలో చదువు జీవితానికి మలుపు అని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి పాఠశాల 2004లో స్థాపించబడిందని, అంచలంచెలుగా దిన దినాభివ ద్ధి చెందుతూ పదవ తరగతి వరకు వ ద్ధి చెందిందని, ప్రస్తుత పరిస్థితుల ద ష్ట్యా, సీబీఎస్ఈ సిలబస్‌కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కార్పొరేట్ విద్యా విధానంలో ఫీజుల మోత మోగుతున్న తరుణంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలతోపాటు, ఇతర పిల్లలకు కూడా నామమాత్రపు ఫీజులతో విద్యనందించడం జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి సింగరేణి పాఠశాలలో 1-5వ తరగతి వరకు సంవత్సరానికి 3,300 రూపాయలు, 6-8వ తరగతి వరకు 4,400 రూపాయలు, 9-10 తరగతి కి 5,500 రూపాయలు ఫీజుతో పాటు స్కూల్ బస్సు ఫీజు 1,200 నుండి 1,600 వరకు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని సూచించారు.